/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శనివారం
08-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 183
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


ఆషాఢ మాసం, శనివారం, తిథి : షష్ఠి సా.09.51 వరకు, నక్షత్రం: పూర్వాభాద్ర, సా :08.36 వరకు, వర్జ్యం: ఉ.05.45-07.17 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.35-08.27 వరకు, రాహుకాలం: ఉ.09.06-10.43 వరకు



## అమర్‌నాథ్ యాత్రకు బ్రేక్

ప్రతికూల వాతావరణంతో యాత్రకు అడ్డంకి

**శ్రీనగర్, జూలై 7 :** వాతావరణం అనుకూలించకపోవడంతో అమర్‌నాథ్ యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపేశారు. శుక్రవారం చాలా ప్రాంతాల్లో వర్షాలు ..మిగతా 2లో



# ఓటమి ఎరుగని మహానేత

ప్రజల హృదయాల్లో చెరగని సంక్షేమ సంతకం

ఉచిత విద్యుత్‌పై తొలి సంతకం చేసిన రైతు బాంధవుడు

రూ.1100 కోట్ల విద్యుత్ బకాయిలు, రైతులపై బనాయించిన కేసులు మాఫీ

అన్నదాతల్ని రుణ విముక్తుల్ని చేసిన రైతు నేస్తం

రూపాయికే వైద్యం చేసి ప్రజల నాడి పట్టిన వైద్యుడు

పేదలకు ప్రాణం పోసిన 'ఆరోగ్యశ్రీ'మంతుడు

ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో నిరుపేదలకు సరస్వతీ కటాక్షం

వైయస్ తెచ్చిన ఆరోగ్యశ్రీ, ఫీ రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ పలు రాష్ట్రాల్లో అమలు

పంట పండినా.. ఎండినా నష్టపోమనే ధీమా రైతులకు కల్పించి వ్యవసాయాన్ని పండుగలా మార్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పేద బిడ్డలను విద్యావంతులుగా తీర్చిదిద్ది ఉన్నత కొలువులకు చేర్చారు. ఆరోగ్యశ్రీతో ఖరీదైన కార్పొరేట్ వైద్యాన్ని నిరుపేదల చెంతకు తెచ్చి ప్రజారోగ్యానికి భరోసానిచ్చారు. ముందుచూపు, చకచకా అభివృద్ధితో ఆర్థిక మాంద్యం ముప్పును ఎలా అధిగమించాలో చాటిచెప్పారు. సంక్షేమాభివృద్ధి పథకాలతో తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని జ్ఞాపకంగా నిలిచారు. పరిపాలనలో మానవత్వాన్ని జోడించి నవయుగానికి నాంది పలికిన ఆ వైతాళికుడే మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి. మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఓటమే ఎరుగని అజేయుడి 74వ జయంతి.

## నేడు సీఎం జగన్ పర్యటన



అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో వైయస్ఆర్ రైతు దినోత్సవంలో పాల్గొననున్న సీఎం

ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద నివాళి

సీఎం జగన్ వైఎస్సార్ జిల్లా పర్యటన పూర్తి షెడ్యూల్

వివరాలు.. 2లో



## గీతాప్రెస్‌ది ఆధ్యాత్మిక సేవ

గీతా ప్రెస్.. కోట్ల మంది విశ్వాసం, దేవాలయం : ప్రధాని మోదీ

నమ్మిన సిద్ధాంతం కోసం కృషి

శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ కితాబు

నేపాలీ భాషలో ప్రచురించిన పురాణాల ఆవిష్కరణ

గోరఖ్‌పూర్‌లో రెండు శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌కు జెండా

వివరాలు.. 2లో

## ఛత్తీస్‌ఘడ్ సంక్షేమంలో ముందుంటాం

అవినీతిపై పోరాటం ఆగదన్న మోదీ

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం





## గుజరాత్ హైకోర్టులో రాహుల్‌కు చుక్కెదురు

సూరత్ ట్రయల్ కోర్టు తీర్పుపై స్టే ఇచ్చేందుకు నిరాకరణ

తీర్పు సరైనదేనని వ్యాఖ్యానించిన హైకోర్టు

ఇక సుప్రీంలో అప్పీల్ చేసుకునే అవకాశం

వివరాలు.. 5లో



## సత్యమే గెలుస్తుంది

రాహుల్‌పై హైకోర్టు తీర్పును స్వాగతించిన బిజెపి

మరింత ముందుకు వెళతామన్న జైరామ్ రమేశ్

వంచన, మోసాలను బయటపెట్టినందుకే రాహుల్‌కు శిక్ష

రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా విమర్శలు

వివరాలు.. 5లో

## రెండువేల నోట్ల మార్పిడి..



రూ.90 లక్షల విలువైన రూ.500నోట్లు ఇస్తే.. రూ.కోటి విలువైన రూ.2000 నోట్లు ఇస్తామని ఒప్పందం

సీఐపై కేసు నమోదు

లోతుగా దర్యాప్తు చేస్తున్నాం: సీపీ

దయచేసి మధ్యవర్తుల మాట నమ్మవద్దు

సీపీ త్రివిక్రమ వర్మ

**విశాఖపట్నం, జూలై 7 (మనం న్యూస్):** విశాఖలో రూ.2వేల నోట్ల మార్పిడి ముఠా వద్ద డబ్బు కాజేసిన ఏఆర్ ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత సహా మరో ఇద్దరు హోం గార్డులను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను సీపీ త్రివిక్రమ వర్మ మీడియాకు వెల్లడించారు. 'విశ్రాంత నావెల్ అధికారులు కొల్లి శ్రీను, శ్రీధర్ తమ వద్దనున్న రూ.2 వేల నోట్లు మార్చుకునేందుకు సూరిబాబు అనే మధ్యవర్తిని ఆశ్రయించారు. రూ.90 లక్షల విలువైన రూ.500నోట్లు ఇస్తే.. రూ.కోటి విలువైన రూ.2000 నోట్లు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే, నగదు మార్పిడిలో ఇబ్బంది రాకుండా ఉండేందుకు సూరిబాబు.. ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత వద్ద హోం గార్డులుగా పని చేస్తున్న శ్యామ్ సుందర్, శ్రీనులను ఆశ్రయించారు' అని సీపీ తెలిపారు. ఆ తర్వాతే కథ అడ్డం తిరిగింది. హోంగార్డులు ..మిగతా 2లో

## ఎస్వీబిసి కార్యక్రమాలు మరింత విస్తృతం

ఎస్వీబీసీ వార్షికోత్సవంలో ఛైర్మన్ ఎస్‌వి సుబ్బారెడ్డి



**తిరుపతి, జూలై 7 (మనం న్యూస్):** టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్‌లో ధర్మప్రచార కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి చెప్పారు. ఎస్వీబీసీ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం తిరుపతిలోని ఛానల్ కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. ఆయన ..మిగతా 2లో



## ఎన్నికల హామీల అమలుకు 52వేల కోట్లు

ఎక్సైజ్ సుంకం భారీగా పెంచిన ప్రభుత్వం

ఐదు హామీల అమలుకు కేటాయించిన బడ్జెట్ ద్వారా ప్రతి కుటుంబానికి అదనంగా రూ.4,000 నుంచి రూ.5,000 వరకూ సాయం

అసెంబ్లీలో బడ్జెట్ సమర్పించిన సిద్దరామయ్య

వివరాలు.. 5లో



## దేశ జీడీపీలో మత్స్య ఉత్పత్తులే కీలకం

ఆజాదీకా అమృత మహోత్సవ్

మత్స్యకారులకు అవగాహన సదస్సు నిర్వహించారు

సదస్సుకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు జ్యోతి ప్రకాశనం చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించారు

**ఏలూరు, జూలై 7 (మనం న్యూస్):** భారతదేశ జీడీపీ మెరుగుదలలో మత్స్య ఉత్పత్తుల రంగం ప్రధానమైందని కేంద్ర భూ విజ్ఞాన శాస్త్ర మంత్రిత్వ శాఖా మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఆజాదీకా అమృత మహోత్సవ్‌లో భాగంగా సముద్ర సమాచార వ్యవస్థల భారత జాతీయ కేంద్రం ఆధ్వర్యంలో సముద్ర సమాచారం, ..మిగతా 2లో

## సీఎం గ్రాఫ్ పడిపోయింది



ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధమే

ఎన్నికలు త్వరగా వస్తే.. రాష్ట్రానికి పట్టిన శని అంత త్వరగా పోతుంది

పులివెందులలో జగన్‌కు ఓటమి ఖాయం..!

చెత్త మీద పన్నేసిన చెత్త ముఖ్యమంత్రి జగనే

సీఎం జగన్ ఢిల్లీ వెళ్లి ఏం సాధించారు?

ముందస్తు ఎన్నికలని వాళ్లే లీకులిస్తారు.. వాళ్లే ఖండిస్తారు..

టీడీపీ అధినేత చంద్రబాబు

**అమరావతి, జూలై 7 (మనం న్యూస్):** ఎన్నికలు ఎంత తొందరగా వస్తే రాష్ట్రానికి పట్టిన శని అంత తొందరగా పోతుందని టీడీపీ అధినేత చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎన్ని కలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం సిద్ధమని ప్రకటించారు. సీఎం వైఎస్ జగన్‌కు పులివెందులలో ఓటమి ఖాయం అని జోస్యం చెప్పారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.. కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన వైసీపీ ముస్లిం, వైశ్య సామాజిక వర్గానికి చెందిన నేతలు కొంతమంది తెలుగుదేశం పార్టీలో చేరారు. కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించిన చంద్రబాబు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జగన్‌కు ఎవరూ ఓటు వేయరన్నారు.. జగన్‌కు పులివెందులలో ఓటమి ఖాయమన్న ఆయన.. ..మిగతా 2లో

### మంచిమాట

జీవితం చాలా కఠినమైన పరీక్ష. కానీ చాలామంది దానిలో విఫలం చెందటానికి కారణం. ప్రతీ ఒక్కరి ప్రశ్నాపత్రం వేరని గ్రహించకపోవటమే.

శుభోదయం

## గీతాప్రెస్‌ది ఆధ్యాత్మిక సేవ

లక్నో, జూలై 7 : ప్రపంచంలోనే కేవలం ఒక సంస్థగానే కాకుండా నమ్మిన సిద్ధాంతాల కోసం జీవిస్తున్న ఏకైక ప్రింటింగ్ ప్రెస్ 'గీతా ప్రెస్' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశం సించారు. అలాగే ఆధ్యాత్మిక సేవలు చేస్తోందని చెప్పారు. గీతా ప్రెస్ అనేది ప్రింటింగ్ ప్రెస్ మాత్రమే కాదని, కోట్లాది మంది ప్రజలకు దేవాలయమని కొనియాడారు. ప్రెస్ పేరులో గీత ఉందని, గీత కోసమే పనిచేస్తోందని అభినందించారు. గీతాప్రెస్ శతాబ్ది ఉత్సావాల ముగింపు సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని గొరఖ్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని శుక్రవారంనాడు పాల్గొన్నారు. గీతా ప్రెస్ నేపాలీ భాషలో అనువదించిన శివపురాణం, మహాశివపురాణం పుస్తకాలను ఈ సందర్భంగా మోడీ ఆవిష్కరించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి సారథ్యంలోని జ్యూరీ ఇటీవల 2021 సంవత్సరానికి గాను గీతాప్రెస్‌కు గాంధీ శాంతి బహుమతిని ప్రకటించింది. ఈ బహుమతి కింద కోటి రూపాయల నగదు, మెమెంటో ప్రదానం ఉంటుంది. అయితే, విరాళాలు తీసుకోవడం తమ సంప్రదాయం కాదని, తదనుగుణంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని తాము అంగీకరించడం గీతాప్రెస్ సున్నితంగా నిరాకరించింది. ఉత్తరప్రదేశ్ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి తన నియోజకవర్గమైన వారణాసిలోనూ పలు కార్యక్రమాల్లో శుక్రవారం పాల్గొన్నారు. గోరఖ్‌పూర్ ర్వైలే స్టేషన్ నుంచి గోరఖ్‌పూర్‌లక్నో, జోధ్‌పూర్ అహ్మదాబాద్ వందేభారత్ రైళ్లను ప్రారంభించారు. రూ.498 కోట్ల వ్యయంతో గోరఖ్‌పూర్ రైల్వే స్టేషన్ రీడవలప్‌మెంట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసారు. వివిధ ప్రాజెక్టులను జాతికి అంకితం చేసారు. గోరఖ్‌పూర్‌లో మరో రెండు వందేభారత్ రైళ్లను ప్రారంభించారు. గోరఖ్‌పూర్ లక్నో వందేభారత్ ఎక్స్‌ప్రెస్, జోధ్‌పూర్ అహ్మదాబాద్ (సబర్మతి) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి మోడీ ప్రారంభించారు. దీంతో దేశవ్యాప్తంగా వందే భారత్ రైళ్ల సంఖ్య 25కి చేరిందని కేంద్ర ప్రభుత్వ అధికారిక ట్వీట్‌లో పేర్కొంది. గాంగా, గోరఖ్‌పూర్ లక్నో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ బాబా గోరఖ్‌నాథ్, లార్డ్ రామ్, అయోధ్య, నవాబ్స్ నగరాల మీదుగా లక్నోకి కలుపుతుంది. వీటితోపాటు 15వ శతాబ్దపు ఆధ్యాత్మిక కవి కబీర్ పట్టణం, సిద్దార్థనగర్, సంత్ కబీర్‌నగర్ వంటి పర్యాటక ప్రదేశాలకు వెళ్లే ప్రయోజనం ఉంది. ఇక జోధ్‌పూర్ సబర్మతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రాజ్‌పుతానా, అహ్మదాబాద్ నగరాలకు కనెక్టివిటీ ఉంది. ఈ రైలు మార్గంలో పాలి, అబు రోడ్, పాలన్‌పూర్, మెహసానా నగరాలను కలుపుతుంది.

## ఛత్తీస్‌ఘడ్ సంక్షేమంలో ముందుంటాం




రాయ్‌పూర్, జూలై 7 : ఛత్తీస్‌గఢ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం తీవ్రంగా విరుచుకుపడ్డారు. అవినీతి ప్రభుత్వంపై చర్యలు తీసుకోవడంలో వెనుకాడేది లేదన్నారు. భయపడేవాడు మోదీయే కాదన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఛత్తీస్‌గఢ్ సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేయబోనని చెప్పారు. ఈ ఏడాది చివరిలో రాష్ట్ర శాసన సభకు ఎన్నికలు జరగబోతున్న సంగతి తెలిసిందే. మోదీ శుక్రవారం ఛత్తీస్‌గఢ్ రాజధాని నగరం రాయ్‌పూర్‌లో రూ.7,600 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భయపడేవాడు మోదీయే కాదని చెప్పారు. కాంగ్రెస్ ఎంత గట్టిగా ప్రయత్నించి నప్పటికీ, తాను ఛత్తీస్‌గఢ్ సంక్షేమానికి చర్యలు చేపట్టడంలో వెనుకంజ వేయబోనని చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పెట్టిన పెట్టుబడులకు రెట్టింపు తాము పెట్టామని చెప్పారు. పేదలకు కాంగ్రెస్ శత్రువు అని చెప్పారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం మారాలని ప్రజలు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో ఆ గాలి వీస్తోందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిని ఓ పెద్ద పంజా ఓ గోడలా అడ్డుకుంటోందని దుయ్యబట్టారు. ఇది కాంగ్రెస్ పంజా అని, ప్రజల హక్కులను లాక్కుంటోందని ఆరోపించారు. రాష్ట్రాన్ని దోచుకుని, నాశనం చేయాలని ఈ పంజా సంకల్పించిందని చెప్పారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బాఘెల్ సమక్షంలోనే మోదీ ఈ ఆరోపణలు చేయడం గమనార్హం. ఈ కొత్త ప్రాజెక్టుల వల్ల ఉద్యోగావకాశాలు పెరుగుతాయని, ప్రజల జీవితాలు మెరుగుపడతాయని మోదీ తెలిపారు. గిరిజన ప్రాబల్య ప్రాంతాల్లో సదుపాయాలు, అభివృద్ధి ప్రస్థానం కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. రాష్ట్రంలోని అంటాగఢ్‌రాయ్‌పూర్ మధ్య నడిచే కొత్త రైలును మోదీ వర్చువల్ విధానంలో జెండా ఊపి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం లబ్దిదారులకు కార్డుల పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తూ, బస్సు ప్రమాదంలో మరణించిన ముగ్గురు వ్యక్తులకు మోదీ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ ప్రమాదంలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గాయపడినవారికి చికిత్స చేయించడానికి సహాయపడతామని తెలిపారు. ముఖ్యమంత్రి భూపేష్ బాఘెల్ అంతకుముందు మోదీకి కొన్ని బహుమతులు అందజేశారు.

## అమర్‌నాథ్ యాత్రకు బ్రేక్

(మొదటిపేజీ తరువాయి)

కురుస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అమరలింగేశ్వరుని దర్శనం చేసుకోవడానికి శుక్రవారం ఉదయం నుంచి భక్తులను అనుమతించడం లేదు. వాతావరణ పరిస్థితి మెరుగుపడిన తర్వాత ఈ యాత్రను పునరుద్ధరిస్తారు. జమ్మూకశ్మీరు రాజధాని శ్రీనగర్ నుంచి 141 కిలోమీటర్ల దూరంలో, సముద్ర మట్టం నుంచి 12,756 అడుగుల ఎత్తులో అమర్‌నాథ్ ఉంది. ఇక్కడి మంచు కొండల్లోని అమరలింగేశ్వరుని దర్శించుకోవడానికి భక్తులు వెళ్తారు. జూలై 1 నుంచి ఈ యాత్ర ప్రారంభమైంది. ఆగస్టు 31తో ముగుస్తుంది. అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్, గండేర్‌బల్ జిల్లాలోని బల్తల్ మార్గాల్లో ఈ యాత్రకు వెళ్లవచ్చు. భక్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు.గురువారం 17,202 మంది భక్తులు అమర లింగేశ్వరుని దర్శించుకున్నారు. దీంతో ఇప్పటి వరకు 84,768 మంది భక్తులు సహజసిద్ధ మంచు లింగం రూపంలోని అమరలింగేశ్వరుని దర్శనం చేసుకున్నారు.బల్తల్, పహల్గామ్ మార్గాల్లో శుక్రవారం 7,010 మంది భక్తులు ఉన్నారు. వీరిలో 5,179 మంది పురుషులు, 1,549 మంది మహిళలు, 21 మంది బాలలు, 228 మంది సాధువులు ఉన్నారు.



### నేడు రైతు దినోత్సవం

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. జిల్లా, రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకేలు) స్థాయిల్లో వేడుకలు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. వీటిలో పెద్ద ఎత్తున రైతులను భాగస్వాములను చేసేలా కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. ఇందులో భాగంగా నాలుగేళ్లుగా పెద్ద ఎత్తున అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ ఏడాది అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

# నేడు సీఎం జగన్ పర్యటన

అమరావతి, జూలై 7 (మనం న్యూస్): ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేడు అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ఏర్పాటు చేసిన వైయస్ఆర్ రైతు దినోత్సవంలో సీఎం వైయస్ జగన్ పాల్గొననున్నారు. అలాగే 2022 ఖరీఫ్లో పంటలు నష్టపోయిన రైతులకు.. ఖరీఫ్-2022 బీమా పరిహారాన్నిముఖ్యమంత్రి అందజేయనున్నారు. అనంతరం బహిరంగసభలో సీఎం వైయస్.జగన్ ప్రసంగిస్తారు. 8వ తేదీ ఉదయం సీఎం వైయస్.జగన్ తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం చేరుకుంటారు. అనంతరం ఏపీ మోడల్ స్కూల్ సమీపంలో సభావేదిక వద్దకు చేరుకుని.. డాక్టర్ వైయస్ఆర్ ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌ను ప్రారంభిస్తారు. ఆ తర్వాత బహిరంగసభలో పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం ఖరీఫ్-2022లో పంట నష్టపోయిన రైతులకు బీమా పరిహారాన్ని బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేయనున్న సీఎం. కార్యక్రమం అనంతరం వైయస్ఆర్ జిల్లా ఇడుపులపాయ చేరుకోనున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 3 రోజులపాటు వైఎస్సార్ జిల్లాలో పర్యటించనున్నారు. జూలై 8 నుంచి 10 వరకు మూడు రోజుల పాటు సీఎం జగన్ పర్యటన ఖరారైంది. 8న ఆయన తండ్రి, ఉమ్మడి ఏపీ మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమంలో సీఎం పాల్గొనేందుకు వైఎస్సార్ జిల్లాకు వెళ్తున్నారు. శనివారం మధ్యాహ్నం 2.05 గంటలకు వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయ, వైఎస్సార్ ఘాట్‌కు సీఎం జగన్ చేరుకునివైఎస్సార్ ఘాట్ వద్ద ఆయనకు నివాళులు అర్పించనున్నారు. కార్యక్రమం పూర్తయ్యాక ఇడుపులపాయలో తన నివాసానికి సీఎం జగన్ చేరుకోనున్నారు. వైఎస్ఆర్ జిల్లాలో రెండో రోజు పర్యటనలో భాగంగా సీఎం జగన్ 9వ తేదీ ఉదయం 9.20 గంటలకు గండిపేట చేరుకుంటారు. గండిపేట వద్ద ఒబెరాయ్ హోటల్ నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం వ్యూ పాయింట్‌ను పరిశీలిస్తారు. ఆ తర్వాత సీఎం జగన్ పులివెందుల చేరుకుని నూతనంగా నిర్మించిన మున్సిపల్ ఆఫీసు భవనాన్ని ప్రారంభించనున్నారు. మున్సిపల్ ఆఫీసు ప్రారంభం అనంతరం పులివెందుల, రాణితోపు చేరుకుని నగరవనాన్ని జగన్ ప్రారంభించనున్నారు. అక్కడ నుంచి గరండాల రివర్ ఫ్రంట్ చేరుకుని కెనాల్ డెవలప్‌మెంట్ ఫేజ్ 1 పనులను ప్రారంభించనున్నారని అధికారులు తెలిపారు. అనంతరం పులివెందులలోని నూతనంగా నిర్మించిన వైఎస్సార్ ఐఎస్‌టిఏ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభిస్తారు. పులివెందులలోని ఏపీ కార్ల్‌లో ఏర్పాటు చేసిన న్యూటెక్ బయో సైన్సెస్‌ను సీఎం జగన్ ప్రారంభించున్నారు. ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు పులివెందులలో వైఎస్సార్ స్పోర్ట్స్ అకాడమీకి ప్రారంభోత్సవం చేయనున్నారు. కార్యక్రమం అనంతరం ఇడుపులపాయ చేరుకోనున్నారు. సోమవారం మూడోరోజూ సైతం జగన్ వైఎస్సార్ జిల్లాలోనే పర్యటించనున్నారు. 10న ఉదయం 9 గంటలకు ఇడుపులపాయ నుంచి బయలుదేరి జగన్ కడప చేరుకోనున్నారు. కడప పట్టణంలోని రాజీవ్ మార్గ్, రాజీవ్ పార్కుతో పాటు పలు అభివృద్ధి పనులనూ ప్రారంభించనున్నారు. అనంతరం కడప నుంచి కొప్పర్తికి జగన్ బయలుదేరి వెళ్లనున్నారు. కొప్పర్తి పారిశ్రామికవాడలో అల్ డిక్సన్ యూనిట్‌ను ప్రారంభించనున్నారు. అక్కడ పలు పారిశ్రామిక యూనిట్లకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం కొప్పర్తి నుంచి కడప చేరుకుని అక్కడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.30 గంటలకు సీఎం జగన్ తాడేపల్లి నివాసానికి చేరుకోనున్నారు.

# సీఎం గ్రాఫ్ పడిపోయింది

(మొదటిపేజీ తరువాయి)

నాలుగేళ్ల నరకాన్ని అనుభవిస్తున్నాం.. రాచమల్లు ప్రొద్దుటూరు బకాసురుడు అంటూ విమర్శించారు. ఎమ్మెల్యే చేసిన తప్పులను ప్రశ్నించినందుకు నందం సుబ్బయ్య అనే టీడీపీ కార్యకర్తను చంపేశాడు. మట్కా నిర్వహణ.. గుట్కాల అమ్మకం.. తోపుడు బళ్ల దగ్గర కూడా మామూళ్లు వసూలు చేయడం ఎమ్మెల్యే రాచమల్లుకు అలవాటు.. ఒకప్పుడు మామూలు కౌన్సిలర్గా కూడా గెలవలేని వ్యక్తి.. ఇప్పుడు ప్రొద్దుటూరును మింగేసే స్థాయిలో బలిసిపోయాడంటూ ఫైర్ అయ్యారు. 'ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు పేదలపై రూ. 51 వేల కోట్ల మేర విద్యుత్ భారం వేశారు. టీడీపీ ప్రభుత్వం రాగానే కరెంట్ ఛార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు చంద్రబాబు.. టమాట రూ. 200కు చేరింది. నిత్యావసర ధరలు పెరిగాయి. టీడీపీ హయాంలో ధరలు పెరిగితే నియంత్రించాం అన్నారు. ఉల్లిపాయ ధరలు పెరిగితే నాసిక్ నుంచి ఉల్లిపాయలు తెప్పించి ధరలను కంట్రోల్ చేశాను. చెత్త మీద పన్నేసిన చెత్త ముఖ్యమంత్రి జగనే అంటూ మండిపడ్డారు. ఏడాదికి మూడు ఉచిత సిలెండర్లు ఇస్తామన్న ఆయన.. తల్లికి వందనం పేరుతో ఎంత మంది పిల్లలుంటే అంత మందికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తామన్నారు. ముగ్గురు పిల్లలుంటే రూ. 45 వేలు.. నలుగురు పిల్లలుంటే రూ. 60 వేలు ఇస్తామని పేర్కొన్నారు చంద్రబాబు. ఈ ప్రభుత్వంలో జాబ్ గ్యారెంటీ లేదు.. ఫిష్ మార్కెట్ పెట్టి ఉద్యోగాలు తెచ్చాననే సీఎం జగనే అంటూ ఎద్దేవా చేశారు చంద్రబాబు.. మేం 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్న ఆయన.. పరిశ్రమలు.. పెట్టుబడులు తెస్తాం. ఉద్యోగం వచ్చేంత వరకు నిరుద్యోగ భృతి ఇస్తాం. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. ప్రతి ఇంటికి కుళాయి ఇస్తాం.. మంచినీటి సౌకర్యం కల్పిస్తాం. బీసీల కోసం రక్షణ చట్టం తెస్తాం. పేదలను ధనికులను



చేసేలా పూర్ టు రిచ్ పేరుతో ప్రత్యేక కార్యక్రమం రూపొందిస్తామంటూ హామీల వర్షం కురిపించారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు. ఇక, సీఎం వైఎస్ జగన్ గ్రాఫ్ పడిపోయింది.. ఎప్పుడు ఎన్నికలు పెట్టినా వైసీపీ ఇంటికి పోవడం ఖాయమనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు చంద్రబాబు.. ఈ ప్రభుత్వం దొంగలకు అండగా ఉంటోంది. నిన్నా మొన్నా ఢిల్లీకి వెళ్లాడు.. ఏ సాధించాడు..? అని ప్రశ్నించారు. ముందస్తు ఎన్నికలంటే వాళ్లే లీకులిస్తారు.. వాళ్లే ఖండిస్తారు.. కానీ, ఎన్నికలు ఎప్పుడొచ్చినా టీడీపీ సిద్ధమని ప్రకటించారు. ఎంత త్వరగా ఎన్నికలు వస్తే.. జగన్ అంత త్వరగా ఇంటికి పోతాడన్న ఆయన.. ప్రభుత్వ పెద్దల ఒత్తిడి వల్ల అధికారులు.. ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్న దుస్థితికి వచ్చారన్నారు.. మరోవైపు.. ఎన్టీఆర్ జన్మదినం రోజు టీడీపీ మహానాడు పెట్టాం.. రేపు వైసీపీ ఆవిర్భావ దినం.. కానీ, ఆవిర్భావ సభలు కేవలం రెండే సార్లు పెట్టారని విమర్శించారు. ఓసారి తల్లిని తప్పించడానికి ఆవిర్భావ సభ పెట్టారు.. మరోసారి శాశ్వత అధ్యక్షునిగా ఎన్నుకోవాలని పెట్టారని దుయ్యబట్టారు చంద్రబాబు.



## యానాది కార్పోరేషన్ పునరుద్ధరిస్తాం

- పాదయాత్రలో లోకేశ్ హామీ

నెల్లూరు, జూలై 7 (మనం న్యూస్): టీడీపీ అధికారంలోకి రాగానే తిరిగి యానాది కార్పొరేషన్‌ను ప్రారంభిస్తామని టీడీపీ యువనేత నారా లోకేష్ స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లాలో యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. శుక్రవారం ఆయన రాజుపాలెంలో యానాదులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ యానాది సోదరుల అభివృద్ధికి టీడీపీ కృషి చేసిందని, వైసీపీ పాలనలో యానాది కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఎస్టీ గురుకుల పాఠశాలలు తిరిగి బలోపేతం చేస్తామన్నారు. అలాగే పెళ్లి కానుక పథకాన్ని తిరిగి ప్రారంభిస్తామని లోకేష్ చెప్పారు. 2014లో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు 50 సంవత్సరాలు దాటిన యానాది సామాజిక వర్గానికి పెన్షన్ ఇచ్చామని లోకేష్ చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్టీకి ఎమ్మెల్సీ ఇసానని చెప్పి సీఎం జగన్ మోసం చేశారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీ సబ్ ఎలాన్ అమలు చేస్తామన్నారు. ఐటీడీఏకు ఐఏఎస్ ఆఫీసర్‌ను నియమిస్తామని, యానాదులకు పక్క ఇళ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. పేదలు శాశ్వతంగా పేదరికంలోనే ఉండాలన్నది వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని లోకేష్ విమర్శించారు.

## పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు

- అసభ్యపోస్టులతో కించపరిచేలా వ్యాఖ్యలు
- డిజిపికి ఫిర్యాదు చేసిన జనసేన మహిళలు

అమరావతి, జూలై 7 (మనం న్యూస్): జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడంపై ఏపీ డీజీపీకి జనసేన మహిళా నేతలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళగిరిలో డీజీపీ పేషీలో వినతిపత్రం ఇచ్చారు. డీజీపీ కార్యాలయంలోనే ఉన్నా.. వినతి పత్రం తీసుకోవడానికి నిరాకరించడంపై మహిళా నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం వైసీపీకి అలవాటుగా మారింది. పనికి మాలిన కుక్కలు పవన్‌పై మొరుగుతున్నారు. నీతిమాలిన వెధవలు ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడు తున్నారు. మేం తల్చుకుంటే.. వ్యక్తిగత కామెంట్లు చేసే వాళ్ల బూడిద కూడా మిగలదు. వినతి పత్రం తీసుకోవడానికి డీజీపీ మొహం చాటేశారు. డీజీపీ సీసీకి ఇచ్చిన వినతి పత్రంపై ఎలాంటి చర్యలు తీసుకోరని మాకు తెలుసు. మేం తీసుకునే చర్యలు ఎలా ఉంటాయో త్వరలో చూస్తారు. వారాహి కింద నిమ్మకాయలను తొక్కినట్టు వైసీపీ నేతల తలలను తొక్కిపారేస్తాం.. ఇదే మా వార్నింగ్. దొంగల ముఠా నాయకుడైన జగన్ క్షమాపణ చెప్పాలని జనసేన మహిళ నేత పాసవెల్లి యశస్వి ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్‌ను అడ్డుకునేందుకే వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారు. వారాహి యాత్రకు ప్రభుత్వం భయపడుతోంది. మా దగ్గర కంప్లెంట్ తీసుకోవద్దని డీజీపీకి వైసీపీ సూచించింది. పవన్ చేసే వారాహి యాత్ర.. వైసీపీ వీడ్కోలు యాత్ర అని జనసేన మహిళా నేత ఘంటా స్వరూప అన్నారు. చిన్న పిల్లల దగ్గర జగన్ పెళ్లాలు.. పెళ్లిళ్ల గురించి దిగజారి మాట్లాడారు. జగన్ ప్రోత్సాహంతోనే వైసీపీ పేటీఎం బ్యాచ్ విర్రవీగుతున్నారు. వైసీపీకి పేటీఎం బ్యాచ్ కావాలేమో.. పవన్ అభిమానులకు ఆ అవసరం లేదు. ఈ చర్యలు ఇక్కడితో ఆపకుంటే శాంతి భద్రతలకు భంగం వాటిల్లే ప్రమాదం ఉంటుంది. తల్లిని, చెల్లినే గెంటేసిన జగన్‌కు మహిళల పట్ల గౌరవం ఎందుకు ఉంటుంది. ఆయన బాటలోనే వైసీపీ కుక్కలు కూడా మహిళల పట్ల అసభ్య పోస్టులు పెడుతున్నాయని జనసేన మహిళా నేత రావి సౌజన్య విమర్శించారు.

## ఎస్వీబిసి కార్యక్రమాలు మరింత విస్తృతం

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలు ఇళ్ల నుండి బయటికి రావడానికి కూడా భయపడిన సమయంలో భక్తులను ఆకట్టుకునేలా చక్కటి కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేశారని వెల్లడించారు. ఎస్వీబీసీ ద్వారా ప్రసారం అయిన సుందరకాండ, భగవద్గీత లాంటి పారాయణాలు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకర్షించాయన్నారు. దీని వల్ల ఛానల్‌కు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వీక్షకులు పెరిగారని వెల్లడించారు. హిందీ, తమిళం, కన్నడ భాషలకు ఆయా కేంద్రాల్లో స్టూడియోలు నిర్మించి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా భక్తులను ఆకట్టుకునేలా కార్యక్రమాలు రూపొందిస్తామన్నారు. టీటీడీ ఈవో, ఎస్వీబీసీ ఎండి ఎవి.ధర్మారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమష్టి కృషితో టీటీడీ సంస్థలతోపాటు సంస్కృత విశ్వవిద్యాలయంలోని పండితులు, ప్రవచనకర్తలు, మేధావులను అనుసంధానం చేసి అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేశామన్నారు. ఎస్వీబీసీ చైర్మన్ సాయికృష్ణ యాచేంద్ర , సీఈవో షణ్ముఖ్‌కుమార్, బోర్డులు సభ్యులు నందకుమార్, టీటీడీ జేఈవో సదా భార్గవి, ఎస్వీ వేద వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, ఎస్వీబీసీ బోర్డు సభ్యురాలు వసంత కవిత, సలహాదారు నాగదుర్గారావు పాల్గొన్నారు.

## రెండువేల నోట్ల మార్పిడి..

(మొదటిపేజీ తరువాయి)

సూరిబాబునే బెదిరించి.. రూ.10 లక్షల ఒప్పందాన్ని రూ.20 లక్షలకు తీసుకెళ్లారు. ఆ మొత్తాన్ని స్వర్ణలత సహా అందరూ పంచుకున్నారు. విషయం తెలుసుకున్న కొల్లి శ్రీను, శ్రీధర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. 'ఒప్పందం కుదిరాక, స్వర్ణలత డ్రైవర్లు శ్యామ్సుందర్, శ్రీను కలిసి సూరిని కొట్టారు. టాస్క్‌ఫోర్స్కు చెబితే మొత్తం సొమ్ము పోతుందని బెదిరించారు. కమీషన్ ఎక్కువ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులు డీసీపీని కలిసి ఫిర్యాదు చేయడంతో వ్యవహారం బయటపడింది. సూరిని ఏ1గా చేర్చాం. సీఐ స్వర్ణలతను ఏ4గా కేసు నమోదు చేశాం. మరింత లోతుగా దర్యాప్తు జరుగుతోంది' అని సీపీ వెల్లడించారు. సెప్టెంబరు నెలాఖరు వరకు నోట్లు మార్చుకునే అవకాశం ఉన్నట్లు సీపీ త్రివిక్రమ వర్మ గుర్తు చేశారు. దయచేసి మధ్యవర్తుల మాట నమ్మవద్దని కోరారు.

నోట్ల మార్పిడి కేసులో మధ్యవర్తిగా వ్యవహించిన సూరిబాబు పైనా ద్వారకా పోలీసులు 341, 386, 506 సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రాత్రి విధుల్లో ఉన్న స్వర్ణలత బృందానికి సీతమ్మదార ప్రాంతంలో సూరిబాబు రూ.90లక్షల విలువైన రూ.2వేల నోట్లతో పట్టుబడ్డాడు. దీంతో స్వర్ణలత సూరిబాబును బెదిరించి రూ.12లక్షలు తీసుకున్నట్లు తేలింది. ఈ విషయంపై నౌకాదళ సిబ్బంది కొల్లి శ్రీను, శ్రీధర్ విశాఖ నగర సీపీ త్రివిక్రమవర్మకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు.. స్వర్ణలత బెదిరించి డబ్బు తీసుకున్నట్లు రుజువు కావడంతో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఆమెకు అనుకూలంగా అధికార పార్టీ పెద్దలు పావులు కదుపుతున్నట్లు తెలిసింది.

## దేశ జీడీపీలో మత్స్య ఉత్పత్తులే కీలకం

(మొదటిపేజీ తరువాయి)

సలహాల సేవలపై జిల్లాలోని మత్స్యకారులకు శుక్రవారం మచిలీపట్నం రెవెన్యూ కళ్యాణ మండపంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు జ్యోతి ప్రకాశనం చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. మత్స్యకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గల పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, సముద్ర సమాచార వ్యవస్థలపై హైదరాబాద్ కేంద్రం మత్స్యకారులకు సలహాలు అందిస్తోందన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ల ద్వారా నేరుగా సమాచారాన్ని చేరవేసే విధంగా సమాచార వ్యవస్థను రూపొందించామన్నారు. చేపలు సమృద్ధిగా దొరికే ప్రాంతాలను తెలుసుకోవడం ద్వారా సమయం, ఇంధనం, డబ్బు, మానవశక్తి ఆదా అవుతుందన్నారు. మంత్రి జోగి రమేశ్ మాట్లాడుతూ, మచిలీపట్నం షిప్పింగ్ హార్బరు నిర్మాణం వేగవంతంగా జరుగుతోందన్నారు. బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ, మచిలీపట్నంలో రీజనల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మత్స్యకార సంఘాల నాయకులు వినతిపత్రాలు సమర్పించారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ, మొబైల్ యాప్ ద్వారా మత్స్యకారులకు ఇచ్చే సమాచారాన్ని అందిపుచ్చుకోవాలన్నారు.

## తిరుమలలో భక్తుల రద్దీ

- సర్వ దర్శనానికి 24 గంటలు

తిరుమల, జూలై 7 (మనం న్యూస్): తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వారాంతం కావడంతో రద్దీ పెరిగింది. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోగా కృష్ణతేజ అతిథి గృహం వరకు భక్తులు క్యూలో నిలబడ్డారు. నిన్న శ్రీవారిని 66,977 మంది భక్తులు దర్శించుకోగా 33,020 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ.4.39 కోట్లు వచ్చిందన్నారు. తిరుపతిలోని రైల్వేస్టేషన్ వెనుక గల గోవిందరాజస్వామి సత్రాల్లో జూలై 10 నుంచి 12వ తేదీ వరకు శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం జరుగనుందని ఆలయ అధికారులు వివరించారు. మూడు రోజుల పాటు ఉదయం భజన మండళ్లతో సుప్రభాతం, సామూహిక భజన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. సాయంత్రం సంగీత విభావరి, ప్రవచన కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. 10వ తేదీన సాయంత్రం 4 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం నుంచి మూడో సత్రం ప్రాంగణం వరకు శోభాయాత్ర నిర్వహిస్తామన్నారు.

# పరిశ్రమలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

- ఎం ఎస్ ఎం ఈ క్రింద 82 క్లెయిమ్ లకు గానూ రూ.4.35 కోట్లు ప్రోత్సాహకాల మంజూరుకు ఆమోదం
- ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు జిల్లా లో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్స్ అనుమతులు పొంది ఉండాలి
- ఒక నెల లోపు అనుమతులు పూర్తిచేసుకోవాలి..
- లేని పక్షం లో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్స్ లను సీజ్ చేస్తాం
- కలెక్టర్ షన్మోహన్





చిత్తూరు,జూలై 7, మనం న్యూస్: పరిశ్రమలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయని, ఈ అవకాశాలు ఎక్కువగా ఏర్పడేలా సంబంధింత అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు.. శుక్రవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమా వేశపు మందిరంలో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ(డి ఐ ఈ పి సి) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం జూన్ 2023 నుండి ఇప్పటి వరకు రూ.55.17 కోట్ల పెట్టుబడితో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు సంబంధించి రెండు మధ్యమ పరిశ్రమలు ఏర్పాటు చేయడమైనదని, దీని ద్వారా 455 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనున్నదని, రూ. రూ.90.17 కోట్ల పెట్టుబడితో 650 చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమలకు సంబంధించి ఉదయం పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవడమైనదని వీటిని కూడా త్వరలోపరిశీలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 3 భారీ, అతి భారీ పరిశ్రమలకు సంబంధించి అనుమతులు ఇవ్వడం జరిగిందని, ఇందులో పుంగనూరు, ఆరడిగుంట లో నిర్మించినున్న ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ పరిశ్రమకు భూమి పూజ చేసుకోవడం జరిగిందని, రానున్న కాలం లో ఈ మూడు పరిశ్రమలు ఉత్పత్తులను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఎం ఎస్ ఎం ఈ క్రింద రూ.10 కోట్ల కు పైబడి 5 పరిశ్రమలు ఏర్పాటుకు మార్గం సుగమం అయిందని త్వరలో ఈ పరిశ్రమల ద్వారా కూడా ఉత్పత్తులు ప్రారంభం అవుతాయని తెలిపారు. సింగల్ డెస్క్ పోర్టల్ కు సంబంధించి మే 2023 నుండి ఇప్పటి వరకు 103 దరఖాస్తులు అందినవని, అందులో 80 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, మిగిలిన వాటిని త్వరలో పరిశీలించి అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పిఎంఈజిపి క్రింద 01.04.2023 నుండి 06.07.2023 వరకు 69 యూనిట్లు మంజూరు కాగా 63 యూనిట్లు గ్రౌండ్ అయినవని, పిఎంఈజిపి 2022-23లో జనరల్, ఓబిసి, ఎస్సి, వారికి రూ.1.73 కోట్లతో 33 యూనిట్ లు మంజూరు చేయడమైనదని తెలిపారు. ఎం ఎస్ ఎం ఈ క్రింద 82 క్లెయిమ్లకు గానూ రూ.4.35 కోట్లు ప్రోత్సాహకాల మంజూరుకు సిఫారసు చేయడమైనదన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు జిల్లాలో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్స్ అనుమతులు పొంది ఉండాలని... ఇందులో ఐఎస్ఐ సర్టిఫికెట్, 1954 ఫుడ్ అడుల్ట్రాషన్ యాక్ట్ ప్రకారం లైసెన్స్,డేంజరస్ ఆఫెన్సివ్ ట్రేడ్ యాక్ట్ ప్రకారం మునిసిపల్/అర్బన్/లోకల్ బాడీలో లైసెన్స్, కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ మరియు జిల్లా పరిశ్రమల కేంద్రంలో రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి.. ఒక నెల లోపు అనుమతులు పూర్తి చేసుకోవాలని,లేని పక్షంలో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్స్ లను సీజ్ చేయడం జరుగు తుందనన్నారు. ఈ సమావేశంలో జిఎం డిఐసి చంద్ర శేఖర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోని,ఎల్డిఎం హరీష్, నాబార్డు డిడి ఎం.సునీల్, జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాస రావు, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి మధు సూదన్ రెడ్డి,జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాజ్యలక్ష్మి,డిపిఓ లక్ష్మి,జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మదన్ మోహన్ రెడ్డి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ యజ మానులు గోవర్ధన్ బాబి, సంబంధిత అధికారులు,ప్రతినిధులు పాల్గొన్నారు.

## మునిసిపాలిటీలో నీటి పైపు లైను మరమ్మత్తులు



కుప్పం, జూలై 7, మనం న్యూస్ : కుప్పం మున్సిపల్కి సంబంధించి 18 వ వార్డులో నీటి పైపులు పగిలి పోవడంతో స్థానికులు కౌన్సిలర్కు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి నీటి పైపులు మరమ్మత్తులు చేయడం జరిగింది అలాగే వార్డు లో జేసిబి సహాయంతో పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది కౌన్సిలర్ కు వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## గంజాయి పండిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు



కుప్పం, జూలై 7, మనం న్యూస్ : కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో గంజాయి సాగు చేస్తున్నారని సమాచా రం. ఉన్నందున జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు పలమనేరు డిఎస్పి రాజాశ్రీ సుధాకర్రెడ్డి ఆధ్వర్యములో కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్. శ్రీధర్ మరియు సబ్-ఇన్స్పెక్టర్ శివకుమార్ మరియు సిబ్బంది మండలంలోని గ్రామాలలో 6వ తేది తనిఖీచేస్తుండగా వానగుట్టపల్లి గ్రామానికి చెందిన శివనప్ప అను అతను తన పొలములో గంజాయి పండించితరువాత సదరు గంజాయిని అమ్ముతున్నాడని సమాచారం మేరకు శివనప్ప తండ్రి మునసిద్దప్ప 2 కిలోలగంజాయి తీసుకుని వెలుతుండగా పట్టుకుని రిమాండుకు పంపడమైనది.అలాగే శుక్రవారం 7 వ తేది పైపాల్యం పంచాయతీ, తంగేడు కుప్పం గ్రామంలోతనిఖీ చేస్తుండగా తంగేడుకుప్పంకు చెందిన నాగరాజు అను అతను తన వ్యవసాయ పొలములోగంజాయి మొక్కలను పండిస్తున్నాడని సమాచారం మేరకు సదరు నాగరాజు పొలములోని సుమారు 70గంజాయి మొక్కలను తొలగించి సదరు గంజాయి మొక్కలను పంచాయతీదార్ల సమక్షములో కాల్చివేసినాగరాజు పై కేసు నమోదు చేసి అతనిని అరెస్టు చేసి రిమాండుకు తరలించడమైనది. మండలములో అక్రమ మద్యం గాని, సారాయి గాని, గంజాయి కలిగి వున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనబడినచో డయల్ 100 కు గాని కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ 9440900733 నెంబరుకు మరియు కుప్పం సబ్-ఇన్స్పెక్టర్ 8639452447 నెంబరుకుచేసి చెప్పవ లెను.మహిళలు ఈవ్ టీజింగ్ చేసిన వారి పై దిశా యాప్ డౌన్లోడ్ చేసుకుని దిశ యాప్ ద్వారాకంప్లెయింట్ చేసినచో వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొంటామని అర్బన్ సి ఐ శ్రీధర్ తెలిపారు

## రాహుల్ గాంధీపై జరుగుతున్న కుట్రకు నిరసన



చిత్తూరు, జులై 7, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేసారు. బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీని మానసికంగా ఇబ్బంది పెట్టే దిశగా కుట్ర పన్నుతోందని, ఇలాంటి కుట్రలు ఎన్ని పన్నినా రానున్న ఎన్నికల్లో రాహుల్ ను ఎదుర్కోవడం బీజేపీ కి సాధ్యం కాదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోటుగారి భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మనికృష్ణ,పీసీసీ సభ్యులు ఏపీ. పరదేశి,కలికిరి నారాయణస్వామి, పూతలపట్టు ప్రభాకర్, ధనంజయ నాయుడు,ఓబీసీ జిల్లా అధ్యక్షులు రావూరి పూర్ణచంద్ర రావు, సమన్వయకమిటీ సభ్యులు ఎం. గోవర్ధన్ రెడ్డి, లీగల్ సెల్ విశ్వనాధరెడ్డి, మహిళలు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పులివర్తి నానికి ఘన స్వాగతం



చంద్రగిరి, జూలై 7, మనం న్యూస్: తానా నిర్వాహకుల ఆహ్వానంతో ముఖ్య అతిథిగా అమెరికాకు వెళ్లిన తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానికి విదేశీ గడ్డపై అభిమానులు ఘన స్వాగతం పలి కారు. అమెరికా ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్లో జూలై 7,8,9 తేదీల్లో జరిగే ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభల్లో పాల్గొనేందుకు నాని ఫిలడెల్ఫియాకు చేరుకున్నారు. తానా ప్రతినిధులు ఆయనకు భారీ ఎత్తున స్వాగత ఏర్పాట్లు చేశారు. విదేశాలలో తెలుగుదేశం పార్టీకి ఎంత అభిమానం ఉండటం తనకు ఎంతో గర్వకారణంగా ఉందని నాని అన్నారు. విదేశాలలో నివాస మున్న తెలుగు వారంతా సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు. టిడిపి విజయానికి అందరూ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎన్ ఆర్ ఐలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముందుచూపుతో అభివృద్ధి చేసిన సాంకేతిక విద్యతో తాము ఈ స్థితికి చేరుకున్నామని గుర్తు చేశారు. తమకు ఉజ్వల భవిష్యత్తు కల్పించిన చంద్రబాబు నాయుడుని తిరిగి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చూడాలని మేమందరం ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. తమ ఆహ్వానం మేరకు అమెరికా దేశం వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫేర్‌వెల్ డే



కుప్పం, జూలై 7, మనం న్యూస్ : కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం పేర్ వెల్ డే ను ఘనంగా నిర్వహించారు ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జూనియర్ డిగ్రీ విద్యార్థులు వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి భోజన సౌకర్యాలు కల్పించి విడిపోలేమంటూ విడిపోతు కళాశాలలోని జరిగిన సంఘటనలను అనుభవాలను నెమరు వేసుకొంటు జూనియర్ విద్యార్థులతో పాలు పంచుకొంటూ జూనియర్ కు కొన్ని సలహాలు అందిస్తూ బాదా హృదయాలతో జూనియర్ డిగ్రీ విద్యార్థులను వీడ్కోలు తీసుకొంటు వెళ్ళారు ఈ కార్యక్రమమానికి కళాశాల ప్రిన్సిపాల్ జింకా లక్ష్మి నారాయణ అధ్యక్షత వహించి కళాశాల వదిలిన తర్వాత మంచిగా జీవితంలో స్థిరపడి గొప్ప ఉద్యోగాలు పొంది జూని యర్కు కూడా దారి చూపిస్తూ కళాశాలను తల్లిదండ్రులను మంచి పేరు తీసుకో రావాలని కోరారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి, డా శైలజ, డా మాధవి, డా రాజ్యా లక్ష్మి, నారాయణ మూర్తి,గణేష్,నాగరాజు తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన గడపగడపకు మన ప్రభుత్వం

- కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్సీ భరత్



శాంతిపురం, జూలై 7, మనం న్యూస్: మండల పరిధిలోని కొలమడుగు గ్రామపంచాయతీలో రెండవ రోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చిత్తూరు ఎంపీ రెడ్డప్ప మరియు ఎమ్మెల్సీ కెఆర్ జేభరత్ పాల్గొన్నారు. మన ముఖ్య మంత్రి జగనన్నను ప్రజలు ఆదరించాలని ఈసారి జరిగే ఎన్నికలలో కూడా ప్రతి ఒక్కరు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిచే విధంగా చేయాలని ప్రజలను కొరారు. ప్రజలకు జగనన్న ప్రభుత్వం ద్వారా మంచి జరిగి ఉంటేనే జగనన్న ఆదరించాలని కోరారు. ఇప్పటివరకు ప్రజల తోడూ నీడగా సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేరుస్తూ అండగా ఉన్న ప్రభుత్వం కేవలం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకు న్నారు. ప్రజలు తాము కోరిన చిన్న చిన్న సమస్యలను అప్పటి కప్పుడు అధికారులను అక్కడి కక్కడే పరిష్కరించారు.ఈ కార్య క్రమంలో జడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు, ఎంపీపీ కే వసుంధర కోదండ రెడ్డి మండల కన్వీనర్ బుల్లెట్ దండ పాణి, వైస్ ఎంపీపీలు టీవీ పట్టాభి, సీఎం సరస్వతి రమేష్, గ్రామ సర్పంచ్ ఎస్ మంగమ్మ మంజునాథ్ ఎంపీటీసీ రుక్మిణమ్మ దేవేంద్రన్ ఉపసర్పంచ్ రామ్మూర్తి, మరియు పలువురు ముఖ్య నాయ కులు నేతలు అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## కుక్కలకు లైసెన్స్ తీసుకోండి

- మునిసిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్



కుప్పం, జూలై 7, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ పరిధి లోని పెంపుడు కుక్కల యజమానులు నగదు చెల్లించి లైసెన్సు బిళ్లలు తీసు కోవాలని మున్సి పల్ కమిషనర్ నర సింహ ప్రసాద్ కోరారు. లైసెన్స్ బిళ్లలు లేని పెంపుడు కుక్కలు బయట తిరిగితే యజమానులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ ఇంజక్షన్లు వేసి పునరుత్పత్తికాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# దాతల వితరణ వెలకట్టలేనిది

- డీఈవో విజయేంద్ర రావు



పూతలపట్టు, జూలై 7, మనం న్యూస్: దాతల వితరణ వెలకట్టలేనిదని జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు అన్నారు. పూతలపట్టు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం 10వ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు పూతలపట్టు రవి రెడ్డి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నగదు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఈవో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రవి ఫౌండేషన్ చైర్మన్ చిల్డ్రన్స్ వైద్యులు డాక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి ఇలాంటి ప్రోత్సాహాలు అందించడం హర్షించదగ్గ విషయమని. ఈ ప్రోత్సాహాలు వల్ల విద్యార్థులు మరింత ఉన్నత స్థాయి ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులను దృష్టిలో పెట్టుకుని చదువులను అభ్యసించాలన్నారు. ఎంపీడీవో గౌరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నదని విద్యార్థులు పాఠశాలలో చేరడం ఒకటే ప్రతి ఒకటి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నదని దీని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు విజ్ఞానవంతులు అవ్వాలని తెలిపారు. రవి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని దీంతోపాటు క్రీడల అభివృద్ధికి ప్రతి సంవత్సరం రూ.పదివేల రూపాయలు అందిస్తామన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను. జన్మభూమిని మరవకుండా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే విద్యార్థులకు ఉచిత వైద్య సేవలు అందిస్తామన్నారు. ఉమాపతి రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు గేటును ఏర్పాటు చేస్తామని తెలిపారు. పదవ తరగతిలో ప్రథమ స్థానంలో వచ్చిన విద్యార్థికి రూ 5 వేలు రూపాయలు. ద్వితీయ స్థానానికి రూ 3 వేల రూపాయలు ద్వితీయ స్థానానికి రూ 2 వేల రూపాయలు 9 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ 1000 రూపాయలు చొప్పున అందించారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్. ఎంఈఓ కృష్ణారెడ్డి. ప్రధానోపాధ్యాయులు దామోదర్ నాయుడు. మాజీ బిల్డింగ్ చైర్మన్ రామ్మూర్తి రెడ్డి. ఉపాధ్యాయులు విశ్వనాథరెడ్డి. మోహన్ రెడ్డి. కృష్ణమూర్తి. సురేందర్ రెడ్డి. నీరజాక్షల నాయుడు. నాదముని. ప్రభాకర్. మాధవి లత. విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నెలలోపు శ్రీనివాస సేతు పనులు పూర్తి

- కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, జూలై 7, మనం న్యూస్ : నెలాఖరు లోపు శ్రీనివాస సేతు మొత్తం నిర్మాణ పనులు పూర్తి అవుతాయని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి పైన శ్రీనివాస సేతు పిల్లర్లపై రెండవ గడ్డర్ అమర్చే పనులను శుక్రవారం మధ్యాహ్నం నగరపాలక, రైల్వే ఇంజినీర్లు, ఆఫ్కాన్స్ ప్రతినిధులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ స్మార్ట్ సిటీ, టిటిడి సంయుక్తంగా నిర్మిస్తున్న శ్రీనివాస సేతు నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి పైన జరుగుతున్న గడ్డర్స్ అమర్చే పనులు పూర్తి అయితే శ్రీనివాస సేతు మొత్తం పూర్తి అవుతుందన్నారు. వారం రోజుల క్రితం ఒక గడ్డర్ అమర్చామని, శుక్రవారం రెండవ గడ్డర్ అమర్చే పనులు పూర్తి అయ్యాయన్నారు. మరో వారం లోపు మూడవ గడ్డర్ అమరుస్తారని అన్నారు. అటు తరువాత పెండింగ్ ఉన్న సెగ్మెంట్స్ అమర్చే పనులు పూర్తి అవుతాయని అన్నారు. ఇప్పటికే మూడు దశల్లో పూర్తి అయిన మార్గాల్లో వాహనాలు అనుమతించామన్నారు. అన్ని పనులు నెలాఖరు లోపు పూర్తి చేస్తామన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డి.ఎస్.పి. నరసప్ప, రైల్వే ఇంజినీర్లు, పోలీసులు, ఆఫ్కాన్స్ ప్రతినిదులు స్వామి, తదితరులు ఉన్నారు.

## బస్సును ఢీకొన్న మోటార్ సైకిల్

- ఒక వ్యక్తికి కాలు ఫ్యాక్చర్, మరో వ్యక్తికి స్వల్ప గాయాలు
- ప్రమాదంలో గాయపడిన వారిని 108లో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలింపు



పాకాల, జూలై 7, మనం న్యూస్: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామలచెరువు పంచాయతీ కుక్కలపల్లి మలుపు వద్ద శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో మోటార్ సైకిల్ అదుపు తప్పి పుంగనూరు డిపోకు చెందిన బస్సును ఢీకొన్న సంఘటన చోటు చేసుకుంది. మోటార్ సైకిల్ లో బెంగళూరు నుండి దామలచెరువు మీదుగా తిరుపతికి వెళుతున్న మార్గంలో కుక్కలపల్లి మలుపు వద్ద మోటార్ సైకిల్ లో ప్రయాణిస్తున్న నిహాల్, రాకేష్ అదుపుతప్పి పుంగనూరు డిపో కు చెందిన బస్సును ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో నిహాల్(25) డ్రైవింగ్ చేస్తుండగా ఇతనికి కుడికాలు ఫ్రాక్చర్ అయింది, వెనక కూర్చున్న రాకేష్ కు స్వల్ప గాయాలు అయ్యాయి, విషయం తెలుసుకున్న పాకాల పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. పాకాల ఎస్.ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.గాయపడిన వారిని తిరుపతి రుయా ఆసుపత్రికి 108లో తరలించారు.

## ప్రేమ విఫలం కావడంతో మనస్థాపం చెంది బావిలోకి దూకి వ్యక్తి ఆత్మహత్య

పాకాల, జులై 7, మనం న్యూస్: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పెద్దరామాపురం పంచాయతీ చిగరపల్లి గ్రామం సమీపంలో విశ్వనాథం అనే వ్యక్తికి చెందిన బావిలో గురువారం రోజున చంద్రగిరి మండలం ఐతేపల్లి పంచాయతీ నడింపల్లి గ్రామస్తుడు రాజశేఖర్(24) తండ్రి మంజునాథన్ అను వ్యక్తి ప్రేమ వైఫల్యం వలన బావిలో దూకి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. స్థానికులు గుర్తించి పాకాల పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించడంతో పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో శవాన్ని వెలికి తీశారు. పాకాల ఎస్.ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# వ్యవసాయ విద్యుత్తు సర్వీసుల మంజూరు వేగవంతం

- వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా
- విధుల నిర్వహణలో అలసత్వం వద్దు
- శ్రీకాళహస్తి రూరల్ సబ్ - డివిజనల్ పరిధిలో అవకతవకలపై విచారణకు ఆదేశం
- తిరుపతి రూరల్ డివిజన్ సమీక్షా సమావేశంలో సిఎండి కె. సంతోష రావు





తిరుపతి, జూలై 7, మనం న్యూస్: సంస్థ పరిధిలో వ్యవసాయ విద్యుత్తు సర్వీసుల మంజూరును వేగవంతం చేయాలని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు అధికారులను ఆదేశించారు. ఎపిఎస్ పిడిసిఎల్ తిరుపతి సర్కిల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం తిరుపతి రూరల్ డివిజన్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో వుంచుకుని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని సూచించారు. రైతులకు పగటిపూట 9 గంటల విద్యుత్తు సరఫరాకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా నియంత్రికలు మరమ్మతుకు గురైతే తక్షణమే నియంత్రికలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కు దరఖాస్తు చేసిన వెంటనే సర్వీసులను మంజూరు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది వినియోగదారులకు నిరంతరం అందుబాటులో వుంటూ విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో అలసత్వం వహించే అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. జగనన్న కాలనీల విద్యుదీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. విద్యుత్ బకాయిలను వసూలు చేసేందుకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయాలు, సమస్యలపై టోల్ ఫ్రీ నంబరు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. తిరుపతి రూరల్ డివిజన్ పరిధిలోని శ్రీకాళహస్తి రూరల్ సబ్ డివిజన్ పరిధిలో చేపడుతున్న కొన్ని పనులల్లో అవకతవకలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ అంశంపై విజిలెన్స్ విభాగంచే విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. అవకతవకలు రుజువైతే సంబంధిత అధికారులు/సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ పిడిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్లు కె. గురవయ్య, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, సూపరింటెండింగ్ ఇంజనీర్ యం. కృష్ణారెడ్డిలతో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వాసురెడ్డి, సుబ్బారావు, అమర్ బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జూనియర్ ఇంజనీర్లు, అకౌంట్స్ విభాగపు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ జయంతి వేడుకలు జయప్రదం చేయండి

- మునిసిపల్ చైర్మన్ సుదీర్



కుప్పం, జూలై 7, మనం న్యూస్: కుప్ప మున్సిపాలిటీ ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్దనున్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైస్సార్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు వేడుకలు నిర్వహించబడును, కుప్పం మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం మరియు జిల్లా ఎమ్మెల్సీ భరత్ సమక్షంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పార్లమెంటు సభ్యులు ఎన్ రెడ్డెప్ప హాజరవుతున్నారు కావున కార్యక్రమానికి స్టేట్ చైర్మన్ స్టేట్ డైరెక్టర్లు, రెస్కో చైర్మన్ ఏఎంసి చైర్మన్ , కుప్పం మండల కన్వీనర్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు, టౌన్ బ్యాంక్ చైర్మన్ పిఎసిఎస్ చైర్మన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, మరియు అడ్వైజరీ కమిటీ మెంబర్లు, గంగమ్మ గుడి చైర్మన్, మైనారిటీ అధ్యక్షులు, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, ఆంజనేయ గుడి చైర్మన్ షాది మహల్ చైర్మన్ , మున్సిపల్ అధికార ప్రతినిధి ,, మైనారిటీ యూత్ ప్రెసిడెంట్లు, యూత్ వైస్ ప్రెసిడెంట్లు,వక్ఫ్ బోర్డ్ సభ్యులు,బిఎస్ఎన్ఎల్ కమిటీ మెంబర్స్, వివిధ మాజీ చైర్మన్లు,కుప్పం మున్సిపాలిటీ అధికార ప్రతినిధి, కుప్పం మున్సిపాలిటీ కో కన్వీనర్, మహిళా పార్టీ అధ్యక్షురాలు మరియు మైనార్టీ విభాగ పార్టీ అధ్యక్షురాలు, వివిధ శాఖల మాజీ చైర్మన్లు, నూతనంగా వేసిన మున్సిపాలిటీ వార్డు కమిటీ మెంబర్లు, పార్టీ ప్రెసిడెంట్లు, మహిళా పార్టీ ప్రెసిడెంట్లు, నూతనంగా ఎన్నుకోబడిన సచివాలయ కన్వీనర్లు, మరియు గృహ సారథులు, బూత్ కన్వీనర్లు, బూత్ కమిటీ మెంబర్లు, మున్సిపల్ ప్రచార కార్యదర్శి, వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ లు, యూత్ ప్రెసిడెంట్లు, యూత్ వైస్ ప్రెసిడెంట్లు, వివిధ మాజీ చైర్మన్లు, కుప్పం మున్సిపాలిటీ సోషల్ మీడియా కన్వీనర్లు, విద్యార్థి విభాగ అధ్యక్షులు, వైస్సార్సీపీలో వివిధ హోదాలో ఉన్న నాయకులు అందరూ జయంతి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని మునిసిపల్ చైర్మన్ సుదీర్ కోరుచున్నారు.

## గోసంరక్షణకు విరాళం



శ్రీకాళహస్తి, జూలై 7, మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం అనుబంధమైన గోశాల లోని గోర్లక్షణకై బెంగళూరు వస్తువులు ఏ.వేంక టలక్ష్మి వారి కుటుంబ సభ్యులు విరాళం అందజేశారు. శుక్రవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో వారు రూ. 30,000 లు విరాళం అందజేశారు.

## ఆగస్ట్ 15లోపు ఆడిటోరియం పనులు పూర్తి కావాలి

- కమిషనర్ హరిత ఐఏఎస్



తిరుపతి కార్పొరేషన్, జూలై 7, మనం న్యూస్: ఆర్ట్ స్టూడియోలో నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం పనులు ఆగస్ట్ 15 లోపు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం తుడా కార్యాలయం సమీపంలో నిర్మాణంలో ఆర్ట్ స్టూడియో పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆగస్టు 15 వ తేదీ లోపు ఆడిటోరియం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 600 మంది కార్యక్రమాలను వీక్షించేందుకు వీలుగా ఆడిటోరియం ఏర్పాటు చేశామన్నారు. ఆడిటోరియం లో ముందు వరుసలో వి.ఐ.పి.ల కొరకు ప్రత్యేకమైన సీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పనులు ఆగస్ట్ 15లోపు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. కమిషనర్ వెంట డి.ఈ.దేవిక, బి.ఎస్.ఆర్. సంస్థ ప్రతనిధులు ఉన్నారు.

# సీసీ కెమెరాలతోనే నేరాలను ఛేదిస్తున్నాం

- పోలీస్ నిఘా నీడలో మదనపల్లి
- వ్యాపారులు సీసీ కెమెరాలు రోడ్ల వైపు ఏర్పాటు చేయాలి
- రాత్రి 10:30 పైన దుకాణాలు తెరవకండి..
- వ్యాపార కూడళ్ళలో వన్ వేని అమలు చేస్తాం..
- నిబంధనలు అతిక్రమిస్తే కఠినమైన చర్యలు
- డిఎస్పీ కేశప్ప...



మదనపల్లి క్రైమ్, జూలై 7, మనం న్యూస్ : సీసీ కెమెరాలతోనే నేరాలను ఛేదిస్తున్నామని, మదనపల్లె పట్టణం లో పోలీసు నిఘా నీడను పటిష్టం చేసి వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ కేశప్ప స్పష్టం చేశారు. స్థానిక ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పి కేశప్ప, సీఐ మహబూబ్ బాషా మాట్లాడుతూ.. మదనపల్లిను నిరంతర పోలీస్ నిఘా నీడలోకి తీసుకువచ్చామని తెలిపారు. ఎక్కడ ఏం నేరం జరిగిన క్షణాల వ్యవధిలో సీసీ కెమెరాల ద్వారా టెక్నికల్ ఆధారాలతో గుర్తించి నేరస్తులను అట్టే పట్టుకుని అరెస్టు చేస్తున్నామని వివరించారు. వ్యాపారస్తులు సీసీ కెమెరాలను దుకాణంలోనే కాకుండా రోడ్లపైకి కూడా మళ్లించి ఏర్పాటు చేస్తే నేరస్తుల కదలికలను సులువుగా కనిపెట్టి అవకాశం ఉందన్నారు. వ్యాపారస్తులు పోలీసులకు సహకరిస్తే నేరాలను అరికట్టడం సులభతరమౌతుందన్నారు. మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో వేల సీసీ కెమెరాలు ఉండడం వల్ల, స్థానిక టుటౌన్ లో ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా కనిపెట్టి నిందితులను పట్టుకుంటున్నామని తెలిపారు. కర్ణాటక సరిహద్దున ఉన్న మదనపల్లి పట్టణం రోజురోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో పొరుగు రాష్ట్రాల నుంచి వస్తున్న దొంగలు మదనపల్లిలో చోరీలకు పాల్పడి చాకచక్యంగా తప్పించుకుని వెళ్ళిపోతున్నారన్నారు. అలాంటి వారి ఆట కట్టించడానికి స్పెషల్ ఫోర్స్, టెక్నికల్ విభాగాల టీములను సమన్వయ పరచడం జరిగిందన్నారు. ఐడి, ఇంటలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్, టెక్నికల్ విభాగాల పోలీసులు అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ ఎక్కడ ఏమి జరిగినా సమాచారాలను సేకరించి, నేరాల తీవ్రతను తగ్గించు తున్నామని తెలిపారు. రాత్రి పదిన్నర గంటల తర్వాత హోటల్లు టీ దుకాణాలు, ఇతర చిల్లర దుకాణాలను తెరవద్దని హెచ్చరించారు. ప్రముఖ వ్యాపార కోడల్లలో ఇకనుంచి వన్ వేను అమలు చేసి, ట్రాఫిక్ సమస్యను నియంత్రించడానికి కృషి చేస్తామని చెప్పారు. వ్యాపారులు సహకరించకుండా వాహనాలు అడ్డదిడ్డంగా పెట్టడం చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వ్యాపార సంస్థల నిర్వాహకులు రాత్రి పది గంటల నుండి తెల్లవారు ఐదు గంటల లోపు లోడింగ్ అన్ లోడింగ్ కార్యక్రమాలు చేపట్టాలని పగలు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడేలా చేయకూడదని హెచ్చరించారు. పోలీసు నిబంధనలు వ్యతిరేకిస్తే ఉపేక్షించేది లేదని డీఎస్పీ సిఐలు స్పష్టం చేశారు.

# గడువులోపు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

- కమిషనర్ హరిత ఐఏఎస్



తిరుపతి కార్పొరేషన్, జూలై 7, మనం న్యూస్: జగనన్న కాలనీల్లో అధికారులకు ఇచ్చిన గడువులోపు ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని హౌసింగ్, ఇంజనీరింగ్ అధికారులను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నగరపాలక సంస్థ ఇంజనీర్లు, హౌసింగ్ అధికారులతో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు కేటాయించిన చిందేపల్లి, జీపాళెం, కల్లూరు, ఎం.కొత్తపల్లి, సూరప్పకశం, టిసి. అగ్రహారం ప్రాంతాల్లో నిర్మాణాలు పూర్తి చేసేందుకు అధికారులను నియమించామని అన్నారు. అయినా నిర్మాణాలు ఆలస్యం అవుతున్నాయని అన్నారు. అధికారులకు కేటాయించిన కాలనీల్లో అందరూ కలస కట్టుగా పని చేసి ఇచ్చిన గడువులోపు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణాలు పూర్తి అయిన ఇండ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. అన్ని లేఔట్లలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. హౌసింగ్, ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకొంటూ ఇంటి నిర్మాణాలపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, హౌసింగ్ పి.డి వెంకటేశ్వర్లు, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, కే.ఎల్.వర్మ, డిఈలు విజయకుమార్ రెడ్డి, సంజీవ్ కుమార్, రవీంద్రరెడ్డి, దేవిక, గోమతి, మహేష్, హౌసింగ్ డిఈలు మోహన్, శ్రీనివాసులు, డి.ఎఫ్.ఓ.శ్రీనివాసులు కాటంరాజు అమెనిటి సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

ములకలచెరువు, జూలై 7, మనం న్యూస్ : ఎమ్మార్పీఎస్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తవడంతో ములకలచెరువు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో ములకలచెరువు మండల కేంద్రంలోని మూడు రోజుల కూడలిలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 59వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ప్రతాప్ కుమార్, జిల్లా నాయకులు వెంకటప్ప, ఎం ఎస్ పి నియోజకవర్గ కోఇ న్చార్జ్ తిరుపాలు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ స్థాపించి 29 సంవత్సరాలు గడుస్తున్న పాలకులు ఏబిసిడి వర్గీకరణ చేయ డంలో నిర్లక్ష్యం చూపుతున్నట్లు తెలిపారు. మందకృ ష్ణ మాదిగ ఆధ్వ ర్యంలో సాధించేంతవరకు పోరాడుతామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసి ప్రజల కోసం విజయాలు సాధించడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రం రాయచోటిలో జరిగే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సభకు పెద్ద ఎత్తున మాదిగలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శి యమ్. విజయకుమార్, మండల నాయకులు , తోపు రమణ, వీరభద్ర, బోడొళ్ళ చంద్ర, మంచింటి వెంకటరమణ, సిద్దిగాళ్ల మల్లికార్జున,పెద్దపాళ్యం చిన్న రెడ్డెప్ప,నరసింహులు, శ్రీపతి, ఎంఎస్పి మండల నాయకులు నాయుకులు తుడుము శ్రీరాములు,పెద్దపాళ్యం రాజ్జన్న, గంగాద్రి, మబ్బు చంద్ర, శేషప్ప, జి. అదేప్ప, ఇ. అదేప్ప, తుడుము నాగరాజు, బి. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## కారు ఢీకొని ఇద్దరు యువకుల పరిస్థితి విషమం

- రోడ్డు ప్రమాద ఘటన ఆలస్యంగా వెలుగులోకి





ములకలచెరువు, జూలై 7, మనం న్యూస్: కారు ఢీకొని యువకుల పరిస్థితి విషమించిన సంఘటన ములకలచెరువులో శుక్రవారం వెలుగు చూసింది. ఇందుకు సంబంధించి బాధితుల కుటుంబీకులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజకవర్గం లోని మొలకలచెరువు మండలం, చౌడసముద్రం పంచాయతీ, కనికలతండాకు చెందిన ప్రవీణ్ కుమార్ నాయక్(21), సంతోష్ నాయక్(21) ఇద్దరు పొరుగు జిల్లాలో కూలీ పనులకు బైకులో బయలుదేరారు. స్కూటర్ ములకలచెరువు సమీపాన ఉండే చీకటిమానుపల్లివద్దకు వెళ్ళగానే కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు యువకులు ఆపస్మారకస్థితికి చేరుకున్నారు. స్థానికులు గమనించి క్షతగాత్రులను పరిశీలించి స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అనంతరం బాధితుల తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో వారు ఆసుపత్రి వద్దకు చేరుకుని మెరుగైన వైద్యం కోసం వెంటనే బెంగుళూరుకు తరలించారు. ఇద్దరి యువకుల పరిస్థితి విషమంగా ఉందని కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఘటన ములకలచెరువు మండలానికి వస్తుందా.. లేక సత్యసాయి జిల్లా, తనకల్లు మండలానికి వస్తుందా.. పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉండగా బాధితులకు న్యాయం చేయాలని వారు గోడును అధికారులకు చెప్పుకుని ప్రాధేయ పడుతున్నారు.

## ప్రజల కోసమే జగనన్న సురక్షా

- ఎంపిపి సుబ్రమణ్యం



రామకుప్పం, జూలై 7, మనం న్యూస్ : రామకుప్పం మండలంలోని బంధార్లపల్లి సచివాలయం-1 లో శుక్రవారం జరిగిన జగనన్న సురక్షా కార్యక్రమంలో ప్రజలకు ఉచితంగా 263 ధృపత్రాలు పంపిణీ చేశారు ఈ భాగంగా 11 రకాల సేవలకు సంబందించి ఉచితంగా ధ్రువపత్రాలు అందించడం జరిగినది. ఈ కార్యక్రమం లో కుల ధృవీకరణ పత్రాలు 117, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు 119, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలు 4, బియ్యం కార్డులు 4, పొజిషన్ సర్టిఫికేట్ 2 మరియు ఈ.డబ్ల్యూ.ఎస్ 2, ముటేషన్ 1,ఆధార్ మొబైల్ నెంబర్ లింక్ 14 మొదలైన సేవల ధృవపత్రాలు మొత్తంగా 263 కి ఉచితంగా ధ్రువపత్రాలు అందించడం జరిగింద న్నారు ఈ కార్యక్రమంలో,నియోజక వర్గ స్థాయి ప్రత్యేక అధికారి శ్రీ చిన్నారెడ్డి మండల స్థాయి ప్రత్యేక అధికారి పురుషోత్తం మండల ఎంపీపీ సుబ్ర మణ్యం ,స్థానిక సర్పంచ్ రాజగోపాల్, మండల కన్వీనర్ బాబు రెడ్డి, మండల కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపిడిఓ కార్యాలయం పరిపా లనాధికారి జయచంద్ర తహసిల్దార్ మురళీ వార్డు సభ్యులు మరియు ఇతర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది క్షేత్ర స్థాయిలో అర్హులను గుర్తించాలి

- స్పెషలాఫీసర్ జాన్ విక్టర్




పూతలపట్టు, జూలై 7, మనం న్యూస్ : ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష క్యాంపు ద్వారా అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి అర్హులకు ధృవపత్రాలు మంజూరు చేయడం జరుగుతున్నదని, జగనన్న సురక్ష క్యాంపు లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ జాన్ విక్టర్ అన్నారు పూతలపట్టు మండలంలోని చిటిపి రాళ్ల సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో నేను పాల్గొన్నారు. గ్రామాలకు సంబంధించిన గ్రామస్తులకు ధ్రువీకరణ పత్రాల మంజూరు విధానం పై ప్రజలకు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ప్రభుత్వం ఉచితంగా ధ్రువపత్రాలను మంజూరు చేయాలని భావించి మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బందిని క్షేత్రస్థాయిలో పర్యటించి ధృవపత్రాల మంజూరుకు సంబంధించి ఇబ్బందులను పరిష్కరించడం జరుగుతుందనన్నారు. ఈ సందర్భంగా అర్హులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రధానంగా ఆదాయ, కుల మరణ. బర్త్ ధ్రువీకరణకు సంబంధించి దరఖాస్తులు ఎక్కువ శాతం వచ్చాయన్నారు పోటు కనుమ సచివాలయంలో తాసిల్దార్ విజయభాస్కర్ జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని ధ్వపాత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ద్వారక నాథరెడ్డి. జడ్పిటిసి దేవిక. ఎంపీడీవో గౌరీ . సర్పంచుల సంఘం అధ్యక్షులు జయచంద్రారెడ్డి. సర్పంచ్ భాస్కర్ నాయుడు మండల సచివాలయ కన్వీనర్. సుధాకర్ రెడ్డి. సచివాలయ కన్వీనర్లు జైపాల్ రెడ్డి. వెంకటరమణ డిప్యూటీ తాసిల్దార్ మహేశ్వరి ఈఓపిఆర్డి మంజునాథ్ పాల్గొన్నారు.

# పిసిపిఎన్డీటి యాక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలి

- లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి
- ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్

సత్యసాయి జిల్లా, జూలై 07, మనం ప్రతినిధి : పిసిపిఎన్డీటి యాక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పుట్టపర్తి కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పిసిపిఎన్డీటి యాక్ట్ పై అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాలైన కర్ణాటకలోని చిక్బల్లాపూర్, తుమకూరు, శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో



లింగ నిష్పత్తి 970 / 1000 ఉందని, ఇతర జిల్లాలతో పోలిస్తే మన జి



ల్లా తక్కువగా లింగ నిష్పత్తి కలిగి ఉందని, పిసిపిఎన్డీటి యాక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయా లన్నారు. జిల్లాలో లింగ నిష్పత్తిని పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయి లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని డిఎంహెచ్వోని ఆదేశించారు. ప్రతి స్కానింగ్ సెంటర్‌కి ప్రభుత్వ అనుమతి తప్ప నిసరిగా ఉండాలని, అనుమతులు లేని వాటిపై కఠిన చర్యలు తీసుకో వాలన్నారు. హిందూపురంలో రాత్రిపూట కూడా ఒక స్కానింగ్ కేంద్రం లో స్కానింగ్ చేస్తున్నట్లు అంతర్ రాష్ట్ర అధికారులు తెలియజేయగా, హిందూపురం పై ప్రత్యేక దష్టి పెట్టాలని ఆదేశించారు. శ్రీ సత్యసాయి జిల్లా వెనుకబడిన జిల్లా అని, కర్ణాటక సరిహద్దు ప్రాంతానికి జిల్లాలోని చిలమత్తూరు, ఆమడగూరు, లేపాక్షి, గుడిబండ, రొళ్ళ, మడకశిర, రొ ద్దం, పరిగి తదితర మండలాలు అనుకొని ఉన్నాయని, ఆయా మండ లాల పరిధిలోని గ్రామాల నుంచి గర్భవతులు లింగ నిర్ధారణ కోసం చిక్బల్లాపూర్, తుమకూరు జిల్లాలోని స్కానింగ్ సెంటర్లకు వెళ్తున్నారన్నారు. ఇక్కడ నుంచి ఎవరైనా ప్రజలు కర్ణాటకలోని ఆయా జిల్లాలకు వచ్చి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే తమకు సమాచారం అందించాలన్నారు. ఎక్కడ లింగ నిర్ధారణ జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. కర్ణాటక సరిహద్దు మండలాల అధికారులు సమాచారాన్ని ఎప్పటికప్పుడు షేర్ చేసుకోవాలన్నారు. పిసిపిఎన్డీటి యాక్ట్ ను అతిక్రమించి లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అంతర్ జిల్లాల స్కానింగ్ సెంటర్ పై డెకాయ్ ఆపరేషన్లను నిర్వహించాలని, ఇందుకోసం ప్రణాళిక రూపొందించాలన్నారు. బాల్య వివాహాలపై బాలికలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో లింగ నిర్ధారణ, బాల్య వివాహాలు అరికట్టేలా ర్టింగ్ లు, పోస్టర్లు ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో మైక్ ద్వారా ప్రచారం చేయాలని ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా అబార్షన్ జరిగితే క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఎక్కడ అబార్షన్ జరిగింది అనే వివరాలను సేకరించాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా.కష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి.నాయక్, చిక్బల్లాపూర్ జిల్లా డిహెచ్ఓ డా.మహేష్ కుమార్, తుమకూర్ జిల్లా డిహెచ్ఓ డా.మంజునాథ్, డిఐఓ డా.కష్ణయ్య, డెమో బాబా ఫక్రుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ పాల్గొన్నారు.

# గుజరాత్ హైకోర్టులో రాహుల్‌కు చుక్కెదురు

అహ్మదాబాద్, జూలై 7 : గుజరాత్ హైకోర్టులో రాహుల్ గాంధీ కి చుక్కెదురైంది. మోదీ ఇంటి పేరుతో రాహుల్ వ్యాఖ్యలు చేసిన కేసులో అతనికి రెండేళ్ల శిక్ష పడిన విషయం తెలిసిందే. ఆ కేసులో రాహుల్ గాంధీ తన ఎంపీ స్టేటస్‌ను కోల్పోయారు. అయితే సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ పరువునష్టం కేసులో రాహుల్ గాంధీ గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు. కింది కోర్టు ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు సమర్థించింది. సూరత్ ట్రయల్ కోర్టు తీర్పుపై స్టే ఇచ్చేందుకు గుజరాత్ హైకోర్టు నిరాకరించింది. దీంతో రాహుల్ గాంధీ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కోల్పోయారు. అయితే ఈ కేసు విషయంలో రాహుల్ గాంధీ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. మోదీ ఇంటిపేరు' కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి గుజరాత్ హైకోర్టులో ఊరట లభించలేదు. సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. సూరత్ సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది. ఆయన దోషి అని ఇచ్చిన తీర్పు అమలును నిలిపేసేందుకు కూడా నిరాకరించింది. దీంతో ఆయనకు గట్టి ఎదు రు దెబ్బ తగిలింది. ఇక ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించవలసి ఉంటుంది. హైకోర్టు నిర్ణయంతో రాహుల్ గాంధీపై లోక్‌సభ సభ్యత్వానికి అనర్హత కొనసాగుతుంది. ఆయన ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం ఉండదు. ఇదిలావుండగా, ఏఐసీసీ ప్రధాన కార్యాలయం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. సెషన్స్ కోర్టు తీర్పుపై రాహుల్ గాంధీ అపీలును విచారించిన హైకోర్టు తీర్పు చెప్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. రాహుల్ గాంధీపై ప్రస్తుత కేసు మాత్రమే కాకుండా మరికొన్ని ఇతర కేసులు కూడా దాఖలయ్యాయని తెలిపింది. వీర్ సావర్కర్ మనుమడు దాఖలు చేసిన కేసు అటువంటి వాటిలో ఒకటి అని గుర్తు చేసింది. ఆయనపై ఎనిమిది క్రిమినల్ పరువు నష్టం కేసులు నమోదై, విచారణలో ఉన్నాయని పేర్కొంది. ఏది ఏమైనప్పటికీ, ఆయనను దోషిగా నిర్ధరిస్తూ ఇచ్చిన తీర్పు ఏ విధంగానూ అన్యాయమైనది కాదని, ఈ తీర్పులో జోక్యం చేసుకోవలసిన అవసరం లేదని స్పష్టం చేసింది. గాంధీ అపీలును దానిలోని యోగ్యతల ఆధారంగా సాధ్యమైనంత త్వరగా విచారించి, తీర్పు చెప్పాలని సెషన్స్ కోర్టును ఆదేశించింది.



2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో బహిరంగ సభలో మాట్లాడుతూ, దొంగలందరి ఇంటి పేరు మోదీ ఎలా అవుతోందని రాహుల్ ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ గుజరాత్‌కు చెందిన పూర్ణేశ్ మోదీ సూరత్ కోర్టులో పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఈ కేసులో ఆయన దోషి అని కోర్టు గత మార్చి 23న తీర్పు చెప్పింది, ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. దోషిగా నిర్ధరణ అయిన వ్యక్తి చట్టసభల సభ్యునిగా కొనసాగడానికి చట్టం అంగీకరించదు కాబట్టి ఆయన వయనాడ్ లోక్‌సభ సభ్యత్వానికి అనర్హుడని లోక్‌సభ సచివాలయం మార్చి 24న ప్రకటించింది. ఈ కోర్టు తీర్పు అమలును నిలుపుదల చేయాలని కోరుతూ రాహుల్ గాంధీ సూరత్ సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను సెషన్స్ కోర్టు ఏప్రిల్ 20న తిరస్కరించింది. దీంతో ఆయన ఏప్రిల్ 25న గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆయనకు తాత్కాలిక ఉపశమనం కల్పించేందుకు హైకోర్టు నిరాకరించింది. వేసవి సెలవుల తర్వాత తీర్పు చెబుతామని తెలిపింది.

# సత్యమే గెలుస్తుంది

న్యూఢిల్లీ, జూలై 7 : పరువు నష్టం కేసులో రాహుల్‌కి విధించిన శిక్షపై స్టే విధించేందుకు గుజరాత్ హైకోర్టు నిరాకరిస్తూ శుక్రవారం తీర్పునిచ్చింది. అయితే, ఈ తీర్పుపై తాము న్యాయపరంగా మరింత ముందుకెళతామని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన 'రాహుల్ గాంధీ అనర్హత వేటుపై గుజరాత్ హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ ఇచ్చిన తీర్పును మేము గమనించాము. ఈ కేసులో న్యాయమూర్తి వాదన అధ్యయనం చేస్తాం. ఈ కేసును మరింత ముందుకు తీసుకెళ్లాలనే మా సంకల్పాన్ని తాజా తీర్పు రెట్టింపు చేస్తుంది' అని రమేష్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రివ్యూ పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు తోసిపుచ్చడాన్ని బీజేపీ స్వాగతించగా, కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. సత్యమే గెలుస్తుందని బీజేపీ వ్యాఖ్యానించగా, కాంగ్రెస్ స్పందిస్తూ, మోసం, ప్రజాధనం దుర్వినియోగాలను బయటపెట్టినందుకు రాహుల్‌ను శిక్షిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు శుక్రవారం తీర్పు చెప్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. రాహుల్ గాంధీపై ప్రస్తుత కేసు మాత్రమే కాకుండా మరికొన్ని ఇతర కేసులు కూడా దాఖలయ్యాయని తెలిపింది. వీర్ సావర్కర్ మనుమడు దాఖలు చేసిన కేసు అటువంటి వాటిలో ఒకటి అని గుర్తు చేసింది. ఆయనపై ఎనిమిది క్రిమినల్ పరువు నష్టం కేసులు నమోదై, విచారణలో ఉన్నాయని పేర్కొంది. ఏది ఏమైనప్పటికీ, ఆయనను దోషిగా నిర్ధరిస్తూ క్రింది కోర్టు ఇచ్చిన తీర్పు ఏ విధంగానూ అన్యాయమైనది కాదని, ఈ తీర్పులో జోక్యం చేసుకోవలసిన అవసరం లేదని స్పష్టం చేసింది. గాంధీ అపీలును దానిలోని యోగ్యతల ఆధారంగా సాధ్యమైనంత త్వరగా విచారించి, తీర్పు చెప్పాలని సెషన్స్ కోర్టును ఆదేశించింది. గుజరాత్ హైకోర్టు తీర్పున బీజేపీ స్వాగతించింది.

ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఇచ్చిన ట్వీట్‌లో 'సత్యమేవ జయతే' అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పిటిషన్‌ను గతంలో సూరత్ సెషన్స్ కోర్టు తోసిపుచ్చిందని, ఇప్పుడు గుజరాత్ హైకోర్టు తోసిపుచ్చిందని చెప్పారు. తీవ్రమైన వ్యాఖ్యలు కూడా చేసిందన్నారు. రాహుల్ గాంధీ వరుసగా నేరాలు చేసే వ్యక్తి అని, ఓబీసీ సమాజానికి క్షమాపణ చెప్పడానికి బదులు, కాంగ్రెస్ నిస్సిగ్గుగా ప్రవర్తిస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణదీప్ సింగ్ సుర్జేవాలా ఇచ్చిన ట్వీట్‌లో, వంచన, మోసం, ప్రజాధనం దుర్వినియోగాలను బయటపెట్టినందుకు రాహుల్ గాంధీని శిక్షిస్తున్నారని ఆరోపించారు. బ్యాంకులను మోసగించిన నీరవ్ మోదీ, అమిత్ మోదీ, నీషల్ మోదీ, మెహుల్ చోక్సీ వంటివారిని శిక్షించడానికి బదులు ప్రజాధనం దుర్వినియోగమవుతుండటాన్ని, మోసాలను బయటపెట్టిన 'మెసెంజర్'ను శిక్షిసున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ సత్యం, ధర్మం, నిర్భయత్వం మార్గాన్ని ఎంచుకున్నారని, అధికార కంచుకోటల్లో ఉన్నవారి నుంచి జవాబుదారీతనాన్ని కోరుతున్నారని చెప్పారు. ఏది ఏమైన ప్పటికీ తాము సత్యం, ధర్మం మార్గంలోనే ముందుకెళ్తామని చెప్పారు. సత్యమేవ జయతే అని నినదించారు.

# ఎన్నికల హామీల అమలుకు 52వేల కోట్లు

బెంగుళూరు, జూలై 7 : అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రధానమైన 5 హామీల అమలుకు కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో పెద్దపీట వేసింది. ఇందుకు అవసరమైన బడ్జెట్ కేటాయింపులు జరిపింది. 5 ప్రధాన హామీల అమలుకు రూ.52,000 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రిగా అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన సీఎం సిద్ధరామయ్య ప్రకటించారు. ఇందువల్ల 1.3 కోట్ల కుటుంబాలు లబ్ది పొందుతాయని చెప్పారు. రూ.3.27 లక్షల కోట్లతో 20232024 బడ్జెటును సిద్ధరామయ్య శుక్రవారంనాడు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఐదు హామీల అమలుకు కేటాయించిన బడ్జెట్ ద్వారా ప్రతి కుటుంబానికి అదనంగా రూ.4,000 నుంచి రూ.5,000 వరకూ సాయం అందుతుందని చెప్పారు. సర్కార్ అమలు చేస్తున్న 5 హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్, పేదలకు ఉచితంగా 10 కిలోల బియ్యం, ఇంటి పెద్దగా ఉన్న మహిళకు రూ.2,000 సాయం, యువకులకు రూ.3,000 వరకూ నిరుద్యోగ భృతి వంటివి ఉన్నాయి. కాగా, 202324 బడ్జెట్ సమర్పణతో ఆర్థిక మంత్రిగా 14 సార్లు బడ్జెట్ ప్రతిపాదించిన రికార్డును సిద్ధరామయ్య సాధించారు. గతంలో 13 సార్లు బడ్జెట్ను ప్రతిపాదించిన రికార్డు మాజీ సీఎం రామకృష్ణ హెగ్డే పేరున ఉంది.

224 అసెంబ్లీ స్థానాలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 135 సీట్లు గెలుచుకుని ఘన విజయం సాధించగా, బీజేపీ 66 సీట్లు, జేడీ(ఎస్) 19 సీట్లకు పరిమితమయ్యాయి. ఆర్థిక మంత్రి బాధ్యతలను నిర్వహిస్తున్న కర్నాటక సీఎం సిద్ధరామయ్య శుక్రవారం 202324 సంవత్సరానికి చెందిన అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. మద్యంపై ఎక్సైజ్ సుంకాన్ని పెంచుతున్నట్లు ఆయన వెల్లడించారు. భారత్‌లో తయారీ అయ్యే విదేశీ మద్యంపై రేట్లను పెంచనున్నట్లు తెలిపారు. 18 రకాల స్లాబులపై ఆ రేటును పెంచుతున్నట్లు చెప్పారు. బీర్లపై ఎక్సైజ్ సుంకాన్ని 175 నుంచి 185 శాతానికి పెంచారు. ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్ 3.35 లక్షల కోట్లు ఉంటుందన్నారు.ఇటీవల అసెంబ్లీ ఎన్నికల వేళ చేసిన అయిదు వాగ్దానాల కోసం సుమారు 52 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు సీఎం తెలిపారు. దీని వల్ల 1.3 కోట్ల మంది లబ్ది పొందనున్నట్లు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు 10 కిలోల ఉచిత బియ్యం, మహిళలకు రూ.2వేలు, నిరుద్యోగ భృతి 3వేలు ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విషయం తెలిసిందే.

## ఒక ఉద్యమంలా జగనన్న సురక్ష ఎంపీపీ



చిలమత్తూరు, జులై 07, (మనం న్యూస్ ) : వారం రోజుల నుం చి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం మండల పరిధిలోని సోమఘట్ట పంచాయతీ లో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ రత్నమ్మ అధ్యక్షత వహించారు. మండల ఎంపీపీ వీయస్ పురుషోత్తం రెడ్డి ముఖ్య అతి థిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులనుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఉద్యమంలా ఈ కార్యక్రమం జ రుగుతోందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు చేయాలంటే దమ్ము, ధైర్యం ఉండే నాయకుడు కావాలని, అలాంటి నాయకుడు ముఖ్యమం త్రిగా ఉండడం తమ అదష్టమని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగ రాజు, ఎంపీడీవో రాంకుమార్, ఈవోఆర్డీ, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, సదాశివారెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, రంగప్ప, శ్రీనివాసులు పంచాయతీ ప్రజలు, సచివాలయం ఉద్యో గులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి మంచి చేసే అందుకే జగనన్న సురక్ష కార్యక్రమం

- వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రవి కుమార్ నాయక్



గార్లదిన్నె, జులై 07, మనం న్యూస్ : సింగనమల మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామంలో, జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామ వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి రెండవ పెన్షన్ మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యూహం రచిస్తున్నారని అలాగే వికలాంగులు వితంతువులతో పాటు ఫిజికల్ హ్యాండీక్యాప్స్, పక్షవాపు వచ్చి ఇంట్లో ఉన్నటువంటి వారికి ప్రతి ఇంటికి రెండు పెన్షన్లను మంజూరు చేయాలని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వాలంటీర్ల సర్వే చేస్తూ వద్దులు వితంతువులు దివాంగులు ఉంటే వారి వివరాలను సేకరించి వారికి మెరుగైన వైద్యంతో పాటు ప్రతి ఇంటికి రెండవ పెన్షన్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించారు ఇలాంటి ముఖ్యమంత్రి మన ఆంధ్ర రాష్ట్రానికి దొరకడం చాలా గర్వకారణమని రవికుమార్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మన శ్రీరాంరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం ఇచ్చి ముఖ్యమంత్రి పర్యటన చేపట్టాలి

- టీడీపీ యువ నాయకుడు డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి



కళ్యాణదుర్గం, జులై 07, (మనం న్యూస్ ) : కళ్యాణదుర్గం నియో జకవర్గంలో జీవ నాడి అయినా బీటీపీ కాలువకు భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇచ్చి సీఎం వైఎస్ జగన్ పర్యటన చేపట్టాలని టీడీపీ యువ నాయకుడు మారుతీ చౌదరి డిమాండ్ చేశారు. శుక్ర వారం అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు చలో కలెక్టరేట్ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, సీనియర్ నాయకుడు చౌళం మల్లికార్జున,సీనియర్ నాయకులు హాజరైన సభ లో ప్రశాంగించారు.జీడిపల్లి నుంచి బీటీపీకి, కుందుర్పి బ్రాంచ్ కెనాల్ కు నీరు ఇచ్చే పథకానికి 1450 ఎకరాల భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇవ్వకుండా, భూ సేకరణ రెండు నెలల్లో పూర్తి చేసి రైతులకు పరిహారం అందిస్తామని చెప్పి రెండేళ్లు పూర్తయిన ఇవ్వకపోవడం సిగ్గుచేటని ఏ మొహం పెట్టుకొని కళ్యాణదుర్గంలో పర్య టిస్తారని విమర్శించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 114 చెరు వులకు నీరుస్తానని మాట ఇచ్చి మాట తప్పినందుకు, భూములు ఇచ్చి న రైతులకు నష్టపరిహారం చెల్లించినందుకు, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించినందుకు, నాలుగేళ్ల గడిచినా కూడా ఇంతవరకు డ్రిప్ పరికరాలు రైతులకు ఇవ్వనందుకు, పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ, అరకోరా మంజూరు చేసి ప్రజలకు మెం డిచేయి చూపించినందుకు పర్యటనలు చేస్తారా అంటూ ప్రశ్నించారు.నీ సభ లో నిన్ను నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్తు కార్యాలయం ముట్టడి



ఉరవకొండ, జులై 07, మనం న్యూస్ : ఉరవకొండ పట్టణంలోని విద్యుత్ కార్యాలయాన్ని శుక్రవారం బూదగవి గ్రామస్తులు ముట్టడించారు. వారం రోజులుగా గ్రామంలో విద్యుత్ సరఫరా సరిగా రాకపోవడంతో వారు కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కార్యాలయంలో ఉన్న సిబ్బందిని బయటకు పంపి తాళాలు వేశారు. గత నాలుగు సంవత్సరాలుగా బూదగవి, వెలిగొండ గ్రామాలకు లైన్ మెన్ లేకపోవడంతో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. పొలాల్లో పండించిన పంటలు కూడా ఎండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్తు కార్యాలయానికి ఫోన్ చేస్తే సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ ఏఈ వ్యవహరిస్తున్న తీరుపై వారు అసహనం వ్యక్తం చేశారు. ఏఈని వెంటనే సస్పెండ్ చేయాలని బూదగవి గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## జయపురంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి

- 7 లక్షల రూపాయలు అందజేసిన మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి



కూడేరు, జులై 07, (మనం న్యూస్) : కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని జయపురం గ్రామంలో గత ఏడాది పి.మారుతి (26) అనే రైతు అప్పుల బాధ తల లేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతనికి భార్య సురేఖ ఒక కుమారుడు,ఒక కూతురు ఉన్నారు. మతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆత్మ చేసుకున్న మతుడి భార్య సురేఖ కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఏడు లక్షల రూపాయలను అం దజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, శాంపురం దేవేంద్ర, హెచ్.ఎర్రి స్వామి, ఎస్. శివ, ఎస్ కే ఎర్రి స్వామి, హెచ్. మర్రి స్వామి, నీలకంఠ, వెంకటేశులు, జే. ఎర్రి స్వామి తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## రేపు జరగబోయే రైతన్నల మహాసభను విజయవంతం చేయండి

- మంత్రి ఉషాశ్రీచరణ్

కళ్యాణదుర్గం, జులై 07, (మనం న్యూస్ ) : మహానేత రైతు భాంధవుడు,దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి జయంతి మరియు వైఎస్సార్ రైతు దినోత్సవం సందర్భంగా రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎ స్.జగన్మోహన్ రెడ్డి విచ్చేయుచున్న సందర్భంగా పర్యటనను విజవంతం చేయాలని మంత్రి ఉషశ్రీ చరణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణం కంబదూరు రోడ్డు సమీపంలో ఏర్పాటు చేయుచున్న బహిరంగ సభా ఏర్పాట్లను, ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్సీ శివరామరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉరవకొండ విశ్వేశ్వరరెడ్డి,పార్టీ జిల్లా అ. ద్యక్షులు పైలా నరసింహయ్య,కళ్యాణదుర్గం నియోజకవర్గ వైస్సార్సీపీ పరిశీలకులు ఎమ్ఆర్సి రెడ్డిలతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం రేపు కళ్యాణదుర్గంలో జరగబోయే సీఎం మహాసభను జిల్లా వ్యాప్తంగా వున్నటువంటి రైతు సోదరులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ స్థాయిలో విచ్చేసి సభను జయప్రదం చేయవలసినదిగా కోరారు.

# బతుకు దుర్భరం

- ఒక్కో టమోటా పది రూపాయలు
- ఏమి కొనేటట్టు లేదు.ఏమి తినేటట్టు లేదు





కర్నూలు, జూలై 07, మనం బ్యూరో : ఒకప్పుడు ఈ కూరగాయలను ఎవరు కొనే పరిస్థితి లేదు. మార్కెట్లో గిట్టుబాటు ధర లభించక పోవడంతో రైతాంగం ఈ పంటను పొలాల్లోనూ, పొలం గట్లలోనూ పారవేసేవారు. అయితే ఆ పంటకు ప్రస్తుతం గతంలో ఎన్నడూ లేనంత డిమాండ్ ఏర్పడింది. ప్రధానంగా సామాన్య ప్రజలు వినియోగించే టమోటా, పచ్చిమిర్చి, చిక్కుడు చెవుల కాయలు, బీర, కాకర తదితర కూరగాయలన్నీ ధరలు ఆకాశాన్ని అంటడంతో ప్రస్తుతం సామాన్యులు ఏమి కొనేటట్టు లేదు, ఏం తినేటట్టు లేదు అన్న చందంగా మారింది. టమోటా పంటను జిల్లాలో అధికంగా గతంలో పండించేవారు. దీంతో జిల్లాలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ టమోటా నిలువలు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, డిమాండ్ కూడా ఎంతో కాలంగా ఉంది. అందుకు గతంలో పాలకులు హామీ ఇచ్చినప్పటికీ ,ఇంతవరకు నెరవేరలేదు. అటు పాలకులు గానీ ఇటు అధికార యంత్రాంగం టమోటా రైతుల డిమాండ్ను పట్టించుకోకపోవడంతో టమోటా సాగు విస్తీర్ణం తగ్గించారు. ఖరీఫ్ సీజన్లో ఒకేసారి రైతులంతా పండించిన పంట మార్కెట్ కు తరలించడంతో ఈ పంటకు డిమాండ్ తగ్గుతోంది. దీంతో ఈ ఏడాది తక్కువ విస్తీర్ణంలో టమోటా పంటలు సాగు చేశారు.గతంలో కిలో టమోటా ఐదు రూపాయలకు కూడా కొనేవారు కాదు. ప్రస్తుతం ఈ కూరగాయల ధరలు భగభగమంటున్నాయి. కిలో టమోటా 160 రూపాయల వరకు మార్కెట్లో ధర పలకడం రాష్ట్ర చరిత్రలోనే రికార్డు సష్టిస్తోంది .దీంతో ఒక్కో టమోటా ఖరీదు పది రూపాయలు పలుకుతుంది. ఇతర కూరగాయల ధరలు కూడా రాకెట్ల మాదిరి పైకి ఎగురుతున్నాయి .ముఖ్యంగా పచ్చిమిర్చి ధర కూడా టమోటా పండ్లతో పోటీ పడుతుంది .ప్రస్తుతం కిలో పచ్చిమిర్చి ధర 160 రూపాయలు పలుకుతోంది. అలాగే బీరా, కాకర, చిక్కుడు, చెవుల కాయలు, వంకాయలు , బీన్స్, క్యాప్సికం తదితర కూరగాయలు ధరలు కూడా భగభగమంటున్నాయి. దీంతో గతంలో ఒక్కో రకం కిలో చొప్పున కూరగాయలు కొనుగోలు చేసేవారు ,ప్రస్తుతం సగం కూరగాయలు కూడా కొనుగోలు చేయడం లేదు. ఒక్కో కూరగాయ ధర కిలో 50 నుంచి 160 రూపాయలకు పెరగడం అందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఆసియా లోనే చిత్తూరు జిల్లా మదనపల్లె టమోటా పండ్లకు ప్రధాన వ్యాపార కేంద్రంగా గుర్తింపు పొందింది. అక్కడ నుంచి ఇతర రాష్ట్రాలకు, ఇతర జిల్లాలకు ఎగుమతి అవుతుంది. ఈ మార్కెట్ కూడా ప్రస్తుతం వెలవెలబోతోంది .ఇతర రాష్ట్రాల్లో ఈ పంట దిగుబడి తక్కువ ఉండడం అందుకు ప్రధాన కారణంగా నిలుస్తోంది.ఇదిలా ఉండగా టమోటా కు మంచి డిపాండ్ ఏర్పడడంతో కర్ణాటక, తమిళనాడు ప్రాంతాలలో ఈ పంటను దొంగలిస్తున్నారంటే టమోటాకు ఏ మేరకు డిమాండ్ ఉందో స్పష్టం అవుతుంది. కాగా ఈ ధరలను అదుపు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినప్పటికీ సామాన్య ప్రజలకు అందుబాటులోకి రావడం లేదు. రైతు బజార్లలో టమోటాలు తక్కువ ధరకు విక్రయించేందుకు చర్యలు చేపట్టినప్పటికీ కేవలం అవి కొద్దిమందికే లభిస్తున్నాయి.కిలో టమాట 98 రూపాయలు రైతు బజార్లలో విక్రయించే విధంగా అధికారులు చర్యలు చేపట్టారు.ఇక గ్రామీణ, మండల ప్రాంతాలలో ఈ ధరలు ఏ మేరకు ఉంటాయో స్పష్టం అవుతుంది. మరి ఈ ధరలు ఎప్పటికి తగ్గుతాయో వేచి చూడాల్సి ఉంది.

కిలో కూరగాయల ధరలు మార్కెట్లో : టమోటా కిలో 160, పచ్చిమిర్చి 160 , చిక్కుడు 120, చెవుల కాయ 60, క్యారెట్ 120, కాకర 80, వంకాయ 60, ఉల్లి 30, క్యాలీఫ్లవర్ 80 , బీర 60, ముల్లంగి 60, క్యారెట్ 120, రూపాయలు ఉన్నాయి.

## భూములు కొల్పోయిన రైతులకు న్యాయం చేయలంటూ ఆందోళన





జూపాడు బంగ్లా, జూలై 07, (మనం న్యూస్) : 'నిర్మాణ పనులను అడ్డుకుంటామంటున్న రైతులు ''ఇష్టానుసారంగా రైతుల అకౌంట్లోకి పరిహారం జమ, ''పరిహారం గురించి రైతులతో సమావేశం ఏర్పాటు చేయని అధికారులు లి మాకు ఇతర ప్రాంతాల్లో భూములు ఇవ్వకుంటే ఆత్మహత్యే శరణ్యమంటున్న రైతులు, 340 సి జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు తమకు న్యాయం చేయలంటూ శుక్రవారం మండల కేంద్రంలో రహదారి పై ఆందోళన చేపట్టారు. మండలంలోని తంగడంచ జూపాడు బంగ్లా తాటిపాడు, బన్నూరు గ్రామాల మీదగా 340 సీ జాతీయ రహదారి నిర్మాణకోసం పొలాల్లో పొద్దులు గుర్తించారు. మాకు జీవనా. దారమైన పొలాలు కొల్పోయి నిర్వాసితులుగా మారుతు న్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పరిహారం గురించి భూములు కొల్పోయిన రైతులతో ఎటువంటి సమావేశాలు ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా జమచేస్తున్నారని వారిచ్చే పరిహారానికి బయట వారి భూమిలో సగభాగం కూడా రాదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని పొలాల్లో సాగుకు నీరందించే బోర్లు కొల్పోయి బీడు భూములుగా మారె అవకాశముందన్నారు. పక్క పక్కగా ఉన్నా. భూములకే వేరు వేరుగా పరిహారం జమచేసున్నారని అవేదన వ్యకం చేశారు. అలాగే వ్యవసాయభూములకు రూ.7.8 లక్షలు గ్రామ కంటాల సమీపంలోని పొలాలకు రూ.16 నుంచి 18 లక్షలు జమచేస్తున్నారు. గ్రామ పొలాలకు ఎంత పరిహారం అందిస్తే అంతే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మాకు తగినంత పరిహాం ఇచ్చి న్యాయం చేయకుంటే నిర్మాణపనుల కోసం వచ్చే వాహనాలను అడ్డుకుంటామని, ఆత్మహత్యలు చేసుకుంటామని రైతులు హెచ్చరిం చారు. అనంతరం తహసీల్దార్ బి పుల్లయ్య యాదవ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సూది రెడ్డి మోహన్ రెడ్డి ఈదుల నాగిరెడ్డి కష్టారెడ్డి, బి మద్దిలేటిరెడ్డి నాని బాబు మాజీ సర్పంచ్ పిక్కిలి శ్రీనివాసులు ఈ వెంకటరమణ గౌడ్ రుక్మాంగదుడు రేపల్లె కన్నయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహానందిలో ఆర్టీఐ కమిషనర్ పూజలు



మహానంది, జూలై 07, మనం న్యూస్ : మహానంది క్షేత్రంలో ఆర్టిఐ కమిషనర్ శ్రీనివాసులు శుక్రవారం పూజలు నిర్వహించారు. స్వామివార్ల దర్శనార్థమై వచ్చిన వారికి ఆలయ ముఖమండపం వద్ద ఈ ఓ చంద్రశేఖర్ రెడ్డి, తహసీల్దార్ జనార్దన్ శెట్టి లు స్వాగతం పలికారు. శ్రీకామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అధికారులు వేదపండితుల వేద మంత్రోత్సరణ మధ్య దుషాలువాతో సన్మానించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ...





వెల్దుర్తి, జూలై 07, (మనం న్యూస్): మాన్యశ్రీ మందకష్ణ మాదిగ 59 వ పుట్టినరోజు, ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వెల్దుర్తి మండల పరిధిలోని కలగోట్ల గ్రామంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ మాదిగ అధ్యక్షతఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ కర్నూలు జిల్లా కో - కన్వీనర్ రెడ్డి పోగు భాస్కర్ మాదిగ మాట్లాడుతూ 1994 జులై 7 వ తారీఖున మాదిగల ఆత్మగౌరవ ఆవిర్భావ దినోత్సవం, మందకష్ణ మాదిగ జన్మ దినం దళిత పీడిత వర్గాలకు అది శుభదినంగా గర్విస్తున్న మన్నా రు. దళిత పీడిత వర్గాల కోసం నిత్యం శ్రమించే సేవకుడిగా ఈ భూమి మీద యావత్ భారత దేశంలో శ్రమించే శ్రమజీవి ఒక ఏకైక నాయకులు మందకష్ణ మాదిగ అని ఈ సందర్భంగా సమాజానికి గుర్తు చేస్తున్నామన్నారు.ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ 59 ఉపకులాల వారి జనాభా ప్రతిపాదికన వర్గీకరణ జరగాలని 29 సంవత్సరాలుగా అనేక అవమానాలను అధిగమిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ రావడం మాదిగ జాతి ఔన్నత్యానికి నిలువెత్తు నిదర్శనంఅని తెలిపారు.ఒక పక్క షెడ్యూల్ కులాల వర్గీకరణ కై పోరు చేస్తూనే మరో పక్క మానవీయ కోణంలో చరిత్రలో నిలిచే ఉద్యమాలను నడిపినటువంటి చరిత్ర మాదిగ దండోరా ఉద్యమానికి మందకష్ణ మాదిగఆలోచన విధానానికి ఉందనిపేర్కొన్నారు. ఆ క్రమంలోనే ఆరోగ్య శ్రీ పథకం,వికలాంగుల పెన్షన్ పెంపు, వద్ధులు, వితంతువుల పెన్షన్ పెంపు తెల్ల రేషన్ కార్డుదారుల రేషన్ పెంపు అనాధ పిల్లల హక్కులకై పోరు ఎస్సీ ఎస్టీ ఉద్యోగు ల ప్రమోషన్ లో రిజర్వేషన్లు సాధించిన లక్ష్యసాధకుడు మహా జననేత రాజ్యాధికార లక్ష్యసాధకుడు మాన్యశ్రీ మందకష్ణ మాదిగ అని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రకుల పేదల సామాజిక న్యాయం కోసం ఆర్థిక న్యాయం రాజకీయ న్యాయం కోసం ఆత్మగౌరవం హక్కులు రాజ్యాధికారం దిశగా నిర్మాణం చైతన్యం పోరాటలను నడిపిస్తున్న మహానేత మందకష్ణ మాదిగ అని అన్నారు.ఈ ఉద్యమ పోరులో బడుగు బలహీన వర్గాల ప్రజలంతా మమేకమై రాజ్యాధికారం సాధించాల్సిన బాధ్యత మనదేనని గుర్తు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమానంతరం కర్నూల్ లోని అనాధ ఆశ్ర మంలో (సిరడ్స్) భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాగేంద్ర మాదిగ, రత్నమయ్య మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ గ్రామ అధ్యక్షులు తిరుపాలు మాదిగ, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు మాదిగ, గ్రామ సర్పంచ్ మద్దిలేటీ, తోల్ల మద్దిలేటి, అయ్యన్న, వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల బోర్డును ఏర్పాటు చేయాలి

- విద్యార్థి సంఘాల నాయకులు



ఎమ్మిగనూరు, జూలై 07, మనం న్యూస్ : పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారని, ప్రభుత్వ పాఠశాల హెచ్ఎంలు నాడు నేడు, డివిడి లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు మహేంద్ర బాబు, నరసన్న విరేష్ యాదవ్, ఆఫ్రిది రఘునాథ్, రామకష్ణ , ప్రభుత్వ ఎంపీపీ హాల్లో ప్రవేట్ ప్రభుత్వ ఉపాధ్యాయుల సమావేశము జరుగుతున్న ఎంఈఓ సమావేశాన్ని అడ్డుకొని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఫీజుల బోర్డును ఏర్పాటు చేయడం లేదని, నిబంధ నలే పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఎంఈఓలు ఆంజనేయులు మధుసూదన్ రాజుకు ప్రవేట్ పాఠశాలలపై తనకిలు నిర్వహించి, వారం వారం తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు కార్పొరేట్ ప్రవేట్ పాఠశాల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వం నిర్ణయించిన విధి విధానాలు అమలు చేయాలని నేను పక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## పేదల మేలు కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం

- ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి



నంద్యాల ప్రతినిధి, జూలై 07, మనం న్యూస్ : నంద్యాల పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని 7,8, 10,12 వార్డుల లో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి,ఎంఎల్సీ ఇషాక్ బాషా, పాల్గొని వార్డు ప్రజల నుండి వచ్చిన సమస్యలను తెలుసుకొని జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను పరిశీలించి సర్టిఫికెట్స్ ను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి మాటాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమార్థం జగనన్న సురక్ష అనే వినూత్నమైన, విప్లవాత్మకమైన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో ఏ ధ్రువపత్రం కావాలన్నా కార్యాల యాలు, అధికారుల చుట్టూ నెలల తరబడి తిరిగేవారని గుర్తు చేశారు. ఇప్పుడు ఇంటికే వద్దకే ధ్రువపత్రాలను అందజేస్తున్నామని అన్నారు. పలు సేవల కోసం, పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువపత్రాలను అందించామని. సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు సంతప్తిస్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా నెల రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వస్తున్నట్లు తెలిపారు. జనన, మరణ, కుల, సిసిఆర్సి, రేషన్ కార్డు డివిజెన్, హౌస్ హ్డ్ డివిజన్, ఆదాయం తదితర 11 రకాల ధ్రువీకరణ పత్రాలను సర్వీస్ ఛార్జ్ లేకుండా ఉచితంగా అందిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీసా, మున్సిపల్ కమిషనర్ రవీంద్రారెడ్డి, కౌన్సిలర్స్ మజీద్, శ్యామ్సుందర్ లాల్,కలాం బాషా,తౌహీద్, కోఆప్షన్ సభ్యులు సలాంముల్లా, 12వ ఇంచార్జ్ గోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కత్తి శంకర్,నిజాం ముద్దీన్, మార్కెట్ కలాం ,మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, అనిల్ అమతరాజ్, మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నవాబు అలఫ్ ఖాన్ స్మారక, అంతర్ పాఠశాలల ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం



కర్నూలు, జూలై 07, మనం న్యూస్ : ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ గల క్రీడ ఫుట్బాల్ క్రీడ అని స్పోర్ట్స్ అథారిటీ సీఈఓ రమణ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్ డోర్ స్టేడియంలో జిల్లా ఫుట్బాల్ సంఘం ఆధ్వర్యంలో నవాబు అలఫ్ ఖాన్ స్మారక అంతర్ పాఠశాలల ఫుట్బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రంలో సి. ఈ. ఓ మాట్లాడుతూ అలఫ్ ఖాన్ ఉమ్మడి రాష్ట్రంలో ఫుట్బాల్ క్రీడా భివద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని వ్యాఖ్యానించారు. క్రమం తప్పకుండా ఫుట్బాల్ కార్యక్రమాలను కొనసాగించి చిన్నారు లను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా రానించేందుకు సంఘం కషి చేస్తుందన్నారు. కార్యక్రమములో సాయి ఎస్ తి.సి ఇన్చార్జి కోచ్ చంద్రశేఖర్, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు, గణేష్ , ఫుట్ బాల్ సంఘం సెక్రెటరీ వై. శ్రీనివాసులు, భువనాంజన్, చౌడేశ్వరులు, ఆరిఫ్, భాష, సుధాకర్, సిహెచ్. చిట్టిబాబు, ఎస్సై రామాంజనేయులు,. రాష్ట్ర పోలీస్ ఫుట్బాల్ టీమ్ కోచ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు కార్యక్రమంలో దివంగత అలాఫ్ ఖాన్ చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించారు.

## బిజెపి తాటాకు చప్పుళ్లకు కాంగ్రెస్ పార్టీ భయపడదు



నంద్యాల ప్రతినిధి, జూలై 07, మనం న్యూస్ : బిజెపి తాటాకు చప్పుడు లకు కాంగ్రెస్ పార్టీ భయపడదు అని నంద్యాల జిల్లా, కాంగ్రెస్ పార్టీ సేవాదళ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ నంద్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అన్నారు .ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ రాహుల్ గాంధీ పై బిజెపి పెట్టిన అక్రమ పరువు నష్టం కేసులో గుజరాత్ హైకోర్టు స్టే ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. ప్రతిపక్ష నాయకులపై దేశవ్యాప్తంగా బిజెపి అక్రమ కేసులు పెట్టి వేధించడం శోచనీయం.పోలీసులను, న్యాయ వ్యవస్థను అడ్డం పెట్టుకుని రాహుల్ గాంధీని, కాంగ్రెస్ పార్టీని ఇబ్బందులు పెట్టాలనుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. మోడీ అవినీతి ,అక్రమాలను పార్లమెంట్ సాక్షిగా ప్రశ్నించిన రాహుల్ పై బిజెపి కక్ష సాధింపు చర్యలు అమానుషం అన్నారు. బిజెపి, మోడీ, అమిత్ షా నిరంకుశ, నియంతత్వ పాలనకు త్వరలోనే దేశ ప్రజలు చరమగీతం పాడుతారన్నారు.కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు అండగా ఉండవలసిన సమయం ఆసన్నమైందన్నారు.

## మాజీ వెయిట్ లిఫ్టర్స్ వారి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేకి సన్మానం



ఎమ్మిగనూరు, జూలై 07, మనం న్యూస్ : పట్టణంలో గత 35 సంవత్సరముల క్రితం దేహదారుఢ్యము మానసిక ఉల్లాసము కొరకు ఏర్పాటు చేసు కున్నటువంటి వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు గతమును గుర్తుచేసుకొని నెమరు వేసుకుంటూ అందరూ ఒక కలయిక కలవాలని ఏర్పాటు చేసిన మాచాని శివకుమార్ ఎంకప్ప దేవరాజు ల ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డికి సన్మానం చేయడమైనది. మాజీ వెయిట్ లిఫ్టర్స్ శివకుమార్, ఎంకప్ప, దేవరాజు మాట్లాడుతూ గతంలో మాకు పెద్దలు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సహాయ సహకారాలను అందిస్తూ ఎమ్మిగనూరుకు మంచి పేరు, ఖ్యాతిని తీసుకురావాలని ఉద్దేశంతో పోటీ కొరకు వివిధ సుదూర ప్రాంతాలకు వెళ్ళుటకుహా క్రీడాకారులమైన మమ్ములను ఎంతో ప్రోత్సహించి ఏమాత్రం డబ్బుకు వెనకాడకుండా మాకు ఎంతో సహాయాన్ని అందజేశారని ఈ కలయిక మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలియజేస్తూ ఈ వెయిట్ లిఫ్టింగ్ క్రీడను పూర్వపు వైభవాన్ని తీసుకొని వస్తామని అందుకు అవసరమైన స్థలమును మాకు కేటాయిస్తే అందులో ఒక కోచింగ్ సెంటర్ ను కట్టించి యువతకు అందుబాటులో ఉంచుతామని స్థానిక ఎమ్మెల్యేకి విన్నపమును తెలియజేశారు. అందులకు స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ దీని కొరకు కావలసిన స్థలంను నేను కచ్చితంగా మీకు ఏర్పాటు చేస్తానని తెలిపారు అందులకు క్రీడాకారులు అందరూ హర్షధ్వానాలతో చెన్నకేశవరెడ్డికి కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు వైస్ ఎంపీపీ పోలయ్య, రహీం,నీలకంఠ, లింగ బాయి యువ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో ప్రజలందరికీ మేలు

మంత్రాలయం, జూలై 07, మనం న్యూస్: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష తో ప్రజలందరికీ ఎంతో మేలు జరుగుతుందని వైకాపా మండల కన్వీనర్ భీంరెడ్డి , ఇన్చార్జి విశ్వనాథ్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వి. తిమ్మాపురం , వగరూర్ గ్రామాల్లో ఎంపిడివో మణిమంజరి అధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్నసురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలన్నీ పరిష్కారమవుతాయిన్నారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎస్ఐ వేణుగోపాల్ రాజ్ , ఆయా గ్రామ సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఫుడ్ కమిషనర్‌ను సత్కరించిన బీజేపీ నాయకులు



డోన్, జూలై 07, (మనం న్యూస్) : వత్తి రిత్య సాధారణ తనిఖీలలో డోన్ మండల అంగన్వాడి సెంటర్లు, పాఠశాలల, వసతి గహాలలో అందజేస్తున్న ఆహారం నాణ్యతను తనిఖీ చేయడానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన బిజెపి నాయకులు. అలాగే పట్టణంలోని ప్రతి నెల రేషన్ బియ్యం మొబైల్ వ్యాను ద్వారా అందించే బియ్యం లబ్ది దారులకు సరిగ్గా అందడం లేదని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియ చెయ్య డం జరిగినది. డోన్ బిజెపి నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి. ఆర్మీ రామయ్య, ఓబీసీమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బోయ బాలకష్ణ, ఓబీసీమోర్చా జిల్లా కార్యదర్శి కోడి అశోక్ కుమార్, నంద్యాల శ్రీను జిల్లా నాయకులు, సోషియల్ మీడియా అప్ప అశోక్ కుమార్, తదితరులు పాల్గొనడం జరిగినది.

# హైమాస్ లైట్స్ త్వరితగతిన ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టండి

- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన





కర్నూలు సిటీ, జులై 07, మనం న్యూస్ : రహదారుల్లో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించిన ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న హైమాస్ లైట్స్ త్వరితగతిన ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టండి, శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్ హెచ్ 40, ఎన్ హెచ్ 44 రహదారుల్లో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించిన ప్రాంతాలలో సోలార్ లైట్స్, సోలార్ బ్లింకర్స్, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేశారని హైమాస్ లైట్లు ఎప్పుడు ఏర్పాటు చేస్తారని రహదారి అధికారులను ప్రశ్నించగా హైమాస్ లైటింగ్ ఏర్పాటుకు అయ్యే ఎస్టిమేషన్ వివరాలను రీజినల్ ఆఫీస్ విజయవాడ వారికి పంపించడం జరిగిందని అక్కడి నుండి అప్రూవల్ రాగానే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కి తెలిపారు. ఓర్వకల్ అండర్ పాస్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ఎంతవరకు వచ్చాయని ఎన్ హెచ్ 40 పిడిని ఆరా తీయగా ఆయన స్పందిస్తూ, ఇందుకు సంబంధించిన ప్రతి పాదనల గురించి చీఫ్ జనరల్ మేనేజర్, రీజినల్ ఆఫీసర్ విజయవాడ వారితో చర్చించడం జరిగిందని, కడప నుండి కర్నూలు జాతీయ రహదారిలో అభివద్ధి చేయవలసిన ముఖ్యమైన పనులను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాలో ఉన్న ఏ పథకం ద్వారా చేయవచ్చు అనే వివరాలను కోరుతూ చీఫ్ జనరల్ మేనేజర్, రీజినల్ ఆఫీసర్ విజయవాడ వారికి ప్రతిపాదనలను పంపడం జరుగుతోందని కలెక్టర్ కి వివరించారు. ఎన్ హెచ్ 44 బెంగళూరు నుండి హైదరాబాద్ వెళ్ళే దారిలో రావూరి గార్డెన్స్ సమీపంలో ప్రమాదాలు నివారించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని కలెక్టర్ ఎన్ హెచ్ 44 హైవే అధికారులకు ఆరా తీశారు. అందుకు సంబంధిత అధికారులు స్పందిస్తూ డ్రైన్ విస్తరణ పనులు మొదలు పెట్టామని, వైడనింగ్‌కి సంబంధించిన ఎస్టిమేషన్లను రీజనల్ ఆఫీస్‌కి పంపించామని, అప్రూవల్ రాగానే అందుకు సంబంధించిన పనులు కూడా మొదలు పెడతామని కలెక్టర్‌కి వివరించారు. నంద్యాల చెక్పోస్ట్ నుండి సఫా ఇంజినీరింగ్ కాలేజ్ వరకు ఏర్పాటు చేయాల్సిన డివైడర్ పనులు ఎంతవరకు వచ్చాయని కలెక్టర్ ఆర్అండ్ బి ఇంజనీరింగ్ అధికారిని ప్రశ్నించారు. రోడ్ విస్తరణ పనులు పూర్తి చేయగానే, డివైడర్ పనులు మొదలు పెడతామని కలెక్టర్ దష్టికి తీసుకొని రాగా, ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రెటరీ దష్టికి తీసుకొని వెళ్లి రోడ్ విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నగరంలోని బస్ షెల్టర్ కు సంబంధించి 47 వరకు నిరుపయోగంగా ఉన్నాయని వాటిని తొలగించి సంబంధిత అధికారులతో కలిసి అనువైన ప్రదేశాల్లో మాత్రమే బస్ షెల్టర్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ కలెక్టర్ కు వివరించారు. నగరంలో సిసి కెమెరాల ఏర్పాటుపై మున్సిపల్ కమీషనర్ స్పందిస్తూ టెండర్స్ ప్రక్రియ పూర్తి అయిందని, వైర్లతో కూడిన సిసి కెమెరాలకు బదులుగా సోలార్ తో పని చేసే వాటిని ఏర్పాటు చేయించే విధంగా చర్యలు తీసుకుంటామని, అందుకు సంబంధించిన ఏజెన్సీలను పోలీస్ అధికారులకు అటాచ్ చేసి త్వరితగతిన సిసి కెమెరాలు ఏర్పాటు చేయించే విధంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ వివరించారు. కర్నూలు నుండి నందికొట్కూరు మార్గంలో ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర అండర్ పాస్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపామని అయితే రీజనల్ కార్యాలయం సంబంధిత ప్రతిపాదనలు కొన్ని అనివార్య కారణాల వల్ల త్రిప్పి పంపడం జరిగిందని, 2023-24 సంవత్సరాలలో సవరించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని సంబంధిత అధికారి జిల్లా కలెక్టర్ కు తెలిపారు. నన్నూరు లోని జగనన్న కాలనీ అప్రోచ్ రోడ్డు కు సంబంధించిన ప్రాంతాన్ని సందర్శించి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎన్ హెచ్ 40 పిడి ని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీధర్, ఆర్టీసి అధికారులు, నేషనల్ హైవే కర్నూలు, అనంతపురం జిల్లాలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుడిదిన్నెలో గ్రామీణ వ్యవసాయ సలహా మండలి సమావేశం

- ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి





రుద్రవరం, జులై 07, మనం న్యూస్ : రుద్రవరం మండల పరిధిలోని ఎరుగుడి దిన్నె గ్రామంలో వ్యవసాయ సహాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీకష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు రైతు భరోసా కేంద్రంలో గ్రామీణ వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. గ్రామీణ వ్యవసాయ సలహా మండలి సమావేశం జరుగుతున్న సమయంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్రావు ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన వీఏఏబి సభ్యులతో మాట్లాడుతూ రైతుల సమస్యల పట్ల అడిగి తెలుసుకుని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై రైతులకు తెలియజేశారు. రైతు భరోసా కేంద్రంలో పురుగు మందులు ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎరువుమందులు పురుగులు కీయస్కో ద్వారా ఆర్డర్ పెట్టి పొందాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుల బాధ తట్టుకోలేక రైతు ఆత్మహత్య



మంత్రాలయం, జూలై 07, (మనం న్యూస్) : అప్పులు తీర్చలేక ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని దిబ్బన దొడ్డి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. మాధవరం ఎస్ఐ కిరణ్ బాబు తెలిపిన వివరాలు మేరకు, గ్రామానికి చెందిన బోయ పెద్ద హనుమంతు (53) అనే రైతు 6 ఎకరాలకు పొలం సాగుకు, నలుగురు కుమార్తెలు పెళ్లి కోసం దాదాపు పది లక్షల అప్పు తీసుకున్నాడని, ఆ అప్పును చెల్లించలేక జీవితం మీద విరక్తి చెంది ఇంటి దగ్గర పత్తి చేనుకు వాడే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మతుడి భార్య బోయ శాంతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## శ్రీ జయతీర్థుల ఆరాధన వేడుకలు





మంత్రాలయం, జూలై 07, (మనం న్యూస్) : కర్నాటక రాష్ట్రం, అనెగుందిలో శ్రీ జయతీర్థుల ఆరాధన మెత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, అనెగుందిలోని శ్రీ జయతీర్థుల మూల బందావనాన్నికి విశేష పూజలు చేశారు. భక్తులు ముందుగా స్వామి బందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామి చిత్ర పటాన్ని రథోత్సంపై ఉంచి అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు. రథోత్సవంలో మహిళా భక్తుల కోలాటాలు, నత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి, దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. మంత్రాలయం.. శ్రీ మఠంలో స్వర్ణ రథోత్సవం, మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో జయతీర్థుల ఆరాధన సందర్భంగా, శుక్రవారం ఉదయం మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా స్వర్ణ రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మఠంఏఏఓ మాధవ్ శెట్టి, మేనేజర్లు ఎస్కే శ్రీనివాస రావు, వెంకటేష్ జోషి , తదితరులు పాల్గొన్నారు.

## తోవి గ్రామంలో నీటి దాహం తీర్చిన మాజీ సర్పంచ్ నర్సప్ప



కౌతాళం, జులై 07, (మనం న్యూస్) : కౌతాళం మండల పరిధిలోని తోవి గ్రామంలో గత వారం నుండి గ్రామంలో నీరు లేనందువలన ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి సహకారంతో మాజీ సర్పంచ్ నరసప్ప ఆధ్వర్యంలో గ్రామానికి నీటి కొరత లేకుండా వాటర్ ట్యాంక్ ను పెట్టడం జరిగింది. గ్రామ ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# కోర్టు తీర్పులపైన ప్రజలకు విశ్వాసం పోతుంది

నంద్యాల ప్రతినిధి, జూలై 07, మనం న్యూస్ : కోర్టుల తీర్పుల పైన ప్రజలకు విశ్వాసం పోతుందని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. శుక్రవారం అమ్మ ఆస్పటల్ సమీపంలో మోర్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. నిరసన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమిత్‌షా చిత్రపటాలను దహనం చేయడం జరిగింది. కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ బిజెపి తాటాకు చప్పుడులకు కాంగ్రెస్ పార్టీ భయపడదు అన్నారు. పోలీసులను, న్యాయ వ్యవస్థను అడ్డం పెట్టుకుని రాహుల్ గాంధీని, కాంగ్రెస్ పార్టీని ఇబ్బందులు పెట్టాలనుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. మోడీ అవినీతి, అక్రమాలను పార్లమెంట్ సాక్షిగా ప్రశ్నించిన రాహుల్ పై బిజెపి కక్ష సాధింపు చర్యలు అమానుషం అన్నారు. వేల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలు కట్టకుండా విదేశాలకు పారిపోతుంటే వారి పైన ఎటువంటి చర్యలు గాని శిక్షలు గాని విధించకుండా ప్రజాధనాన్ని మోడీ బంధువులకు దోచిపెడుతుంటే వాటి గురించి ఎటువంటి కేసులు లేవు అని లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు .ఈ కార్యక్రమంలో



నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, జిల్లా యస్సి అధ్యక్షులు నాగలింగం, పాణ్యం నియోజకవర్గ కోఆర్డినేషన్ మెంబర్ సాంబశివుడు, శేఖర్, మధు, సుంకన్నా, మిగతా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షతో ప్రజానీకానికి లబ్ధి

- ఎమ్మెల్యే గంగుల

రుద్రవరం, జులై 07, మనం న్యూస్ : రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన జగనన్న సురక్షతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఎంతో లబ్ధి చేకూరు తుందని ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎర్రగుడిదిన్నె గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా అర్హులైన వారికి ఆయా శాఖలకు చెందిన పలు రకాల ధ్రువపత్రాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంతో రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఎంతో లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్ రవీంద్ర ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం



రాఘవరెడ్డి, ఆయా శాఖలకు చెందిన పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# నాసిరకంగా బ్రిడ్జి నిర్మాణం





- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లు
- పనుల పట్ల అధికారుల పర్యవేక్షణ లోపం

రుద్రవరం, జూలై 07, మనం న్యూస్: మండల కేంద్రానికి సమీపంలో ఉన్న నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న తెలువగంగా ప్రధాన కాలువ కట్ట 22వ ఉపకాలవ కు నూతనంగా చేపట్టిన బ్రిడ్జి నిర్మాణాలు పనులను సంబంధిత కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నాసిరకంగా పనులు చేపడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి కాలువల మరమ్మతులు, నిర్మాణాలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసింది. ఇందుకు విరుద్ధంగా సంబంధిత కాంట్రాక్టర్లు తెలుగంగ ప్రధాన కాలవలో ప్రవాహానికి వచ్చిన ఎర్ర ఇసుకను అక్కడికి తరలించి నిర్మాణాలు చేపడుతు న్నారు. ఇలా నాసిరకంగా నిర్మాణాలు చేపడితే నీటి ప్రవాహానికి బ్రిడ్జి నిర్మాణాలు కూలిపోయే అవకాశం ఉందని రైతులు ఆరోపిస్తు న్నారు. సంబంధిత అధికారులు పనుల పట్ల పర్య వేక్షణ లేకపోవడంతోని కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు పనులు జరిగే ప్రాంతంలో పనులు పరిశీలించి నాణ్యవంతంగా నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మండల సహాయ గణాంక అధికారులకు కంప్యూటర్లు పంపిణీ



కర్నూలు సిటీ, జులై 07, మనం న్యూస్ : జిల్లాలోని 8 మండల సహాయ గణాంక అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన కంప్యూటర్లను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో జిల్లాలోని 8 మండల కేంద్రాలలోని కర్నూలు ఉప గణాంక అధికారి, సహాయ గణాంక అధికారి, పెద్ద కడబూరు, గూడూరు, నందవరం, కోసిగి, దేవనకొండ, ఎమ్మి గనూరు, మండలాలలోని సహాయ గణాంక అధికారులకు ఈరోజు అధునాతన కంప్యూటర్లను పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు అధికారులు కార్యాలయాలకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ భార్గవ తేజ, ముఖ్య ప్రణాళిక అధికారి అప్పలకొండ, సిపిఓ కార్యాలయం సహాయ సంచాలకులు జి భారతి, కార్యాలయ సిబ్బంది ఎస్ వి రమణ, ఎస్ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ హెల్ప్‌లైన్ కాల్ సెంటర్ ప్రారంభోత్సవం



కర్నూలు సిటీ, జులై 07, మనం న్యూస్ : కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం కార్యలయంలో , చైల్డ్ హెల్ప్ లైన్ కాల్ సెంటర్'''' ను జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.ఎన్. ఉమామహేశ్వరి, ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్, మాట్లాడుతూ ఈ చైల్డ్ హెల్ప్ లైన్ కాల్ సెంటర్ 24 గంటలు ( 24/7) పిల్లల సంరక్షణార్థం కోసం పని చేయటం జరుగుతుంది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా 0 నుండి 18 సం,, లోపు బాలల సమస్యలను చైల్డ్ హెల్ప్ లైన్ - 1098 లేదా 112 కి కానీ జిల్లాలో చైల్డ్ లైన్ లైన్ కాల్ సెంటర్ నెంబర్ - 08518 231098 కి కాల్ చేయాలని, తెలియ చేయడం జరిగింది. ఈ కాల్ సెంటర్ సిబ్బంది 24 గం,,లు (24/7) రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తించటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డిసిపిఓ శారద, బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ జుబెదా బేగం, సభ్యులు సంజీవ రెడ్డి, మధు సుధాకర్, సుపరిండెంట్ భాష, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సుంకన్న ఐసిపిస్ సిబ్బంది చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్నతోనే భవిష్యత్తుకు గ్యారంటీ

- వైకాపా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు

నందికొట్కూరు, జులై 07, (మనం న్యూస్) : రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలన్న, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న అది ఒక్క చంద్రన్నతోనే మన రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ, ఉంటుందని వైకాపా ప్రభుత్వం లో రాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు తప్పవని తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి పేర్కొన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని కొత్తపల్లి మండలం గువ్వల కుంట్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ నంది కొట్కూరు ఇంచార్జ్ గిత్త జయసూర్య ఆధ్వర్యంలో భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి పర్యటించి టిడిపి ప్రకటించిన మానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల మరియు నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కెనడా ఓపెన్ క్వార్టర్స్ చేరిన పీవీ సింధు..
## ఈ సారైనా టైటిల్ కొట్టేనా!

ఒలింపిక్స్ మహిళల విభాగంలో రెండు పతకాలు సాధించిన ఏకైక అథ్లెట్‌గా చరిత్రకెక్కిన పీవీ సింధు.. గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నది. రెండు ఒలింపిక్ పతకాలతో పాటు లెక్కలేనన్ని టైటిల్స్ ఖాతాలో వేసుకున్న ఈ తెలుగమ్మాయి.. ప్రస్తుతం ఒక్క టైటిల్ నెగ్గేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నది. నిరుడు బర్మింగ్హామ్ కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణం సాధించిన అనంతరం సింధు.. మరో టైటిల్ గెలువలేకపోయింది. గాయం కారణంగా కొన్నాళ్లు ఆటకు దూరమైన ఈ తెలుగమ్మాయి.. తిరిగి కోలుకొని కోర్టులో అడుగుపెట్టినా.. మునుపటి జోరు కనబర్చలేకపోతున్నది. బీడబ్ల్యూఎఫ్ వరల్ టూర్ ర్యాంకింగ్ టోర్నీల్లో అడపాదడపా విజయాలు సాధిస్తున్నా.. నిలకడ కొనసాగించడంలో విఫలమవుతున్నది. ఇటీవలి కాలంలో ఓ సూపర్ సిరీస్ సెమీఫైనల్‌కు చేరడం తప్ప ఈ సీజన్లో సింధు చెప్పుకోదగ్గ విజయాలు సాధించలేకపోయింది. కెనడా ఓపెన్ సూపర్-500 టోర్నీలో మాత్రం సింధు జోరు కనబరుస్తున్నది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో 21-16, 21-9తో టైలాను చిత్తుచేసిన సింధుకు ప్రిక్వార్టర్స్లో ప్రత్యర్థి నుంచి వాకోవర్ లభించింది. దీంతో నేరుగా క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టిన సింధు.. ఫాంగ్ జైతో అమీతుమీ తేల్చుకోనుంది. మరోవైపు పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్స్లో భారత యువ షట్లర్ లక్ష్యసేన్ 21-15, 21-11తో యోగర్ కొలిహో (బ్రెజిల్) నెగ్గి క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టాడు. ఈ సీజన్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోతున్న లక్ష్యసేన్.. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగి వరుస గేమ్‌లో విజయం సాధించడం విశేషం. పురుషుల డబుల్స్‌లో ప్రసాద్-విష్ణువర్ధన్ గౌడ్ జోడీ ప్రిక్వార్టర్స్‌లో ఓడి ఇంటి బాటపట్టింది.

## క్రికెటర్ కావాల్సినోడిని..

### బ్యాడ్మింటన్ వైపు ఎందుకొచ్చానంటే..? : గోపిచంద్

భారత బ్యాడ్మింటన్‌లో పుల్లెల గోపిచంద్ ఒక దిగ్గజం. తన అద్వితీయ ఆటతో ఈతరం ఆటగాళ్లకు స్ఫూర్తిగా నిలిచాడు. ప్రస్తుతం జాతీయ జట్టుకు హెడ్ కోచ్‌గా ఉన్న అతను తన జీవితంలోని ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. బెంగళురలోని మనీకం ట్రోల్ స్టార్టప్ కాంక్లేవ్ 2023 కార్యక్రమంలో మాట్లాడిన గోపిచంద్ మొదట్లో క్రికెటర్ అవ్వాలనుకున్నాని చెప్పా డు. కానీ, జట్టులో చోటు దక్కకపోవడంతో బ్యాడ్మిం టన్ వైపు వచ్చాడట. 'చిన్నప్పుడు ఫుట్‌బాల్ నా ఫేవరెట్ గేమ్. కానీ, నా మోకాళ్లు సహకరించకపోవడంతో ఫుట్‌బాల్ ఆడలేకపోయాను. అయితే.. క్రికెటర్ అవ్వాల నుకున్నా. కానీ, జట్టులోకి నన్ను తీసుకోలేదు. దాంతో, బ్యాడ్మింటన్ ఆటపై దృష్టి సారించాను' అని ద్రోణాచార్య అవార్డు గ్రహీత అయిన గోపిచంద్ తెలిపాడు.

### పరీక్షలో 38 మార్కులే

అంతేకాదు ఇంజనీరింగ్ పరీక్షలో ఫెయిల్ కావడం తన అదృష్టమని అన్నాడు. 'నేను ఇంజనీరింగ్ పరీక్ష రాశాను. అందులో పాస్ మార్కులు 45. కానీ, నాకు 38 మార్కులే వచ్చాయి. ఒకవేళ ఏడు ప్రశ్నలకు సరైన సమాధానం పెట్టి ఉంటే స్పోర్ట్స్ కోటాలో ఇంజనీర్ అయ్యేవాడిని. అయితే.. అది ఆ రంగంపై పెద్ద ప్రభా వం చూపేది. ఒకరకంగా అది నా మంచికే జరి గింది. నేను బ్యాడ్మింటన్ను ఒక ఆప్షన్ అనుకోలేదు. ఇందులో కచ్చితంగా సక్సెస్ కావాలనే లక్ష్యంతో ఆడాను' అని గోపిచంద్ చెప్పు కొచ్చాడు.




### ఎన్నో రికార్డులు.. అవార్డులు

గోపిచంద్ ఎన్నో రికార్డులు నెలకొల్పాడు. వాటిలో కొన్ని.. ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ చాంపి యన్షిప్ నెగ్గిన రెండో భారతీయుడు గోపిచంద్. 1996 నుంచి వరుసగా ఐదేళ్లు జాతీయ చాంపియన్గా రికార్డు సృష్టించాడు. అంతేకాదు 1998 కామ న్వెల్త్ గేమ్స్లో కాంస్య పతకం గెలిచాడు. ఆ ఏడాది అతడకి అర్జున అవార్డు వచ్చింది. ఆటకు వీడ్కోలు పలికిన తర్వాత గోపిచంద్ తన పేరుతో సొంతంగా అకాడమీ పెట్టాడు. పీవీ సింధు, సైనా నెహ్వాల్ వంటి స్టార్ షట్లర్లను భారత్కు అందించాడు. అతడి సేవల్ని గుర్తించిన భార త ప్రభుత్వం ద్రోణాచార్య అవార్డుతో సత్కరించింది.

## ధోనీపై ట్వీటు పేల్చిన వీరేంద్ర సెహ్వాగ్

### సోషల్ మీడియాలో వైరల్‌గా స్పెషల్ గ్రీటింగ్స్

భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ స్టయిల్ వేరు. సందర్భానికి అనుగుణంగా హాస్యాన్ని జోడిస్తూ వీరూ చేసే ట్వీట్లు థౌజెండ్ వాలా లాగా పేలుతుం టాయి. ఇప్పుడు ఇదే కోవలో వీరూ మరో ట్వీట్ పేల్చా డు. మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ పుట్టినరోజు సందర్భంగా సెహ్వాగ్ ట్విట్టర్లో చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్గా మారింది. శుక్రవారం 42 పడిలోకి ప్రవేశించిన ధోనీకి వీరూ వినూత్న రీతిలో విషెస్ చెప్పాడు. ఏడో నెల ఏడో తేదీ, జెర్సీ నంబర్ ఏడు ఇలా ఏడును ఉదహరిస్తూ ధోనీతో కలిసి ఉన్న ఫొటోలను పోస్ట్ చేశాడు. 'సూర్య భగవానుడి రథాన్ని ఏడు గుర్రాలు లాగినట్లే.. రుగ్వేదంలో ఏడు ఖండాలు, ఏడు కాలాలు, ఏడు కోటలు, ఏడు మ్యూజి కల్ నోట్స్, పెండ్లిలో ఏడు ప్రమాణాలు, ప్రపంచంలో ఏడు వింతలు, అదే కోవలో ఏడు నెల, ఏడో తేదీన జన్మించిన ధోనీకి శుభాకాంక్షలు అంటూ రాశాడు. ఇలా మహీపై తాజా, మాజీ క్రికెటర్లు, అభిమానులు పుట్టినరోజు శుభాకాంక్షలతో ముంచెత్తారు. ప్రపంచ క్రికెట్లో తనకంటూ ఒక పేజీని లిఖించిన ధోనీ భారత్కు దక్కిన మేలిమ ముత్యం. మైదానంలో ప్రశాంతంగా కనిపించే ధోనీ తనదైన చాకచక్యంతో జట్టును ఎన్నో చిరస్మరణీయ విజయాలందించాడు. టీ20, వన్డే ప్రపంచకప్లతో పాటు భారత్కు చాంపియన్స్ ట్రోఫీ అందించిన ఏకైక కెప్టెన్గా అరుదైన ఘనత సొంతం చేసుకున్నాడు. అంతటితో ఆగకుండా ఐపీఎల్లో రికార్డు స్థాయిలో చెన్నై సూపర్కింగ్స్ను ఐదు సార్లు విజేతగా నిలిపి ఔరా అనిపించాడు. నాలుగు పదుల వయసులోనూ యువకులతో పోటీపడుతూ ముందుకు సాగుతున్న మహీ మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.




## ప్రభాస్‌తో ఒకే ఫ్రేమ్‌లో కనిపించడం గౌరవంగా భావిస్తున్నా..

- ప్రాజెక్ట్ కే పై అమితాబ్ బచ్చన్

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ నటిస్తున్న సినిమాల్లో ఒకటి ప్రాజెక్ట్ కే. మహానటి ఫేం నాగ్‌అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. సైన్స్ ఫిక్షన్ జోనర్లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. తాజాగా ఈ ప్రతిష్టాత్మక సినిమాలో భాగం కావడం పట్ల మరోసారి తన ఎక్జయిట్మెంటును అందరితో పంచుకున్నాడు బిగ్ బీ.'ప్రభాస్ లాంటి యాక్టర్తో ఒకే ఫ్రేమ్‌లో కనిపించే అవకాశం రావడం గౌర వంగా ఫీలవుతున్నా. అందరికీ ధన్యవాదాలు.. నా గురించి ఆలో చించినందుకు ధన్యవాదాలు నాగి (నాగ్ అశ్విన్)సార్.. ప్రభాస్ నా పట్ల చూపిన వినయం, నాకు ఇచ్చిన గౌరవం మనస్సుకు హత్తుకునేలా భావోద్వేగపూరితంగా ఉన్నాయి. నా ఒక్కడికే కాదు.. ప్రాజెక్ట్ కేలో పాలుపంచుకున్న వారందరికీ.. మీ కృషి కొత్త పుంతలు తొక్కాలని ఆశిస్తూ.. ప్రేమతో ప్రార్థిస్తున్నా..' అని ట్వీట్ చేశాడు అమితాబ్ బచ్చన్. ఇప్పుడీ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది.ప్రాజెక్ట్ కేలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే , దిశా పటానీ, ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన దీపికా పదుకొనే లుక్తోపాటు ప్రభాస్ హ్యాండ్ లుక్ సినిమా హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా ఉండబోతున్నట్టు చెబుతున్నాయి. మరోవైపు ప్రాజెక్ట్ కేలో కీలకం కాబోయే రైడర్స్ (యూనిఫారమ్డ్ విలన్ ఆర్మీ) కాస్ట్యూమ్స్ మేకింగ్, అసెంబ్లింగ్ వీడియోను మేకర్స్ విడుదల చేయగా.. నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని



2024 జనవరి 12న విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.ప్రాజెక్ట్ ఓ టీజర్‌ను యూఎస్ఏలో గ్రాండ్‌గా లాంచ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారని ఇప్పటికే అప్డేట్ వచ్చిం ది. ప్రభాస్ మరోవైపు ప్రశాంత్ నీల్ డైరెక్షన్లో నటిస్తున్న సలార్ షూటింగ్‌తో బిజీగా ఉన్నాడు. దీంతోపాటు మారుతి హార్రర్ కామెడీ ప్రాజెక్ట్ కూడా సెట్స్‌పై ఉంది.

## నెక్స్ట్ సినిమాపై అప్‌డేట్ ఇచ్చేసిన మెగాస్టార్




ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన మాస్ ఎంటర్టైనర్ చిత్రం భోళా శంకర్ కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రంకి మెగాస్టార్ అయితే తన డబ్బింగ్ మొత్తాన్ని కంప్లీట్ చేయగా ఇపుడు మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ అయితే తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ద్వారా షేర్ చేశారు. మరి నిన్న డబ్బింగ్‌ని కంప్లీట్ చేసిన చిరు ఇప్పుడు తన భార్య సురేఖతో కలిసి ఓ చిన్న వెకేషన్‌కి అయితే వెళ్తున్నట్టుగా తెలిపారు. మరి తమ ఇద్దరిపై కూడా పలు ఫోటోలు కూడా షేర్ చేసి తమ హ్యాపీ మూమెంట్స్‌ని అయితే షేర్ చేశారు. ఇక ఈ వెకేషన్ తర్వాత అయితే వచ్చి నెక్స్ట్ చిత్రాన్ని అనౌన్స్ చేస్తానని కూడా ఇంకో ఇంట్రెస్టింగ్ అప్డేట్‌ని ఈ పోస్ట్ ద్వారా తెలిపారు. అలాగే ఈ చిత్రం ఒక హిలేరియస్ ఎంటర్టైనర్‌గా ఉంటుంది అని ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌ని గోల్ బాక్స్ ఎంట ర్టైన్మెంట్స్ వారు నిర్మాణం అని తెలిపారు. దీనితో ఈ చిత్రం బ్రో డాడీ రీమేక్ అని ఆల్ మోస్ట్ కన్ఫర్మ్ అయ్యిపోయింది.

మనం సినిమా
manamcinema

## నేనలా చేస్తే.. ఇది 30వ సినిమా అయ్యుండేది..

మంచు మనోజ్ హీరోగా నటించిన ప్రయాణం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది బెంగాలీ భామ పాయల్ ఘోష్. ఆ తర్వాత ఎన్టీఆర్ నటించిన ఊసరవెల్లిలో చిత్ర పాత్రలో మెరిసింది. ఈ బ్యూటీ సిల్వర్ స్క్రీన్‌పై కనిపించక చాలా కాలమే అవుతుంది. పాయల్ ఘోష్ కొత్త సినిమా అప్డేట్ సందర్భంగా చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో, మరోవైపు ఇండస్ట్రీ సర్కిల్‌లో టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారాయి. ఇండస్ట్రీలో ఎక్కువ పాత్రల్లో నటించే అవకాశం రావాలంటే.. కమిట్‌మెంట్ ఇవ్వాల్సి ఉంటుందని చెప్పడంతో.. తన అనుభవాలను షేర్ చేసుకో వాలని ఫ్యాన్స్ నుంచి రిక్వెస్టు వచ్చాయి. ఈ నేపథ్యంలో పాయల్ ఘోష్ స్పందిస్తూ.. ఫైర్ ఆఫ్ లవ్: రెడ్ సినిమాతో నా 11వ ప్రాజెక్టును పూర్తి చేస్తా. నేను ఎవరితో నైనా కమిట్ అయితే. ఇది 30వ సినిమా అయ్యుండేదని చెప్పకొచ్చింది. పాయల్ ఘోష్ గతంలో బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. పెద్ద సినిమాల్లో అవ కాశం రావాలంటే కమిట్మెంట్ ఇవ్వాలి. ఎవరితో కమిట్ అవ్వకుండా.. అది సాధ్యం కాదు.. ఇండస్ట్రీలో రాణించాలనుకునే అప్కమింగ్ యాక్టర్లు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి చెబుతూ.. పని చేసుకునే వాతావరణం ప్రాధాన్యతను మరోసారి అందరికీ గుర్తు చేసి ట్రెండింగ్లో నిలుస్తోంది పాయల్ ఘోష్. మరి పాయల్ ఘోష్ కామెంట్స్‌పై ఇండస్ట్రీ ప్రముఖు లెవరైనా స్పందిస్తారా..? అనేది చూడాలి.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.